

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
అన్నమయ్య
సోమవారం | 9 మార్చి 2026
పేజీలు 8



## ఎమ్మెల్యే మాధవిని సన్మానించిన బ్రహ్మకుమారీలు

కడప టౌన్, మేజర్ న్యూస్:
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ విప్,కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవ రెడ్డి బ్రహ్మకుమారీలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.రాజయోగిని బి.కె.గీత దీదీ ఎమ్మెల్యే కు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈశ్వరీయ కానుకను బహూకరించి ఎమ్మెల్యే మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. మహిళ నాయకురాలిగా అన్ని విధాల రాణిస్తూ కడప నియోజకవర్గ అభివృద్ధికి వారు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. రాజకీయాలలో రాణించడం అంటే అంత సామాన్య విషయం కాదన్నారు. మహిళలకు ఎమ్మెల్యే మాధవి రెడ్డి స్ఫూర్తి ప్రధాతని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బి. కె. ప్రదీప అక్కయ్య,బి. కె. కావ్య అక్కయ్య పాల్గొన్నారు. తనను సన్మానించినందుకు బ్రహ్మకుమారిలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# "కేర్" లెస్




### పేదోని వైద్యంపై నిర్లక్ష్యం

* రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఇష్టారాజ్యం,,,
* అర్హత లేనివారి నుండి వైద్యసేవలు,, * ప్రశ్నిస్తే ఇబ్బందులు
* నిబంధనలు గాలికి * జీతం ఫుల్ ,,డ్యూటీ హాఫ్
* పేదల వైద్యంపై వైద్యాధికారుల చిన్న చూపు,,,
* విధులకు రాకపోయినా హాజరు ఫుల్,,,
* జీతం ఇచ్చే వైద్యం కంటే తమ ప్రైవేట్ హాస్పిటల్ లే ముఖ్యం
* పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్న వైద్యాధికారులు,,,

వైద్యో నారాయణ హరి అని అంటుంటారు. కానీ రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి మాత్రం వైద్య నారాయణోహరి అనడం కంటే వైద్యం అందక ముందే హరి అనేలా ఇక్కడి వ్యవహారాలు నడుస్తున్నాయి. అసలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి పేరుకు పెద్ద ఆసుపత్రి అయినా కేవలం ఇక్కడ పని చేసే వారికి పెద్ద ఆస్పత్రి ఏమోగానీ పేదలకు మాత్రం ఇది అసలు ఆసుపత్రిలో అనిపించడం లేదు. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు విధులకు హాజరు కావడం, అర్హత లేని వారికి పలురకాల వైద్య పరీక్షలు చేసే అవకాశాలు కల్పించడం, అర్హత

మిగతా 2లో





## అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత కల్పించాలి

**కడప టౌన్ , మేజర్ న్యూస్:**నగరంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తల లింగమూర్తి సారధ్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై డైరెక్టర్ సుబ్బరాయుడు హాజరయ్యారు. కందుకూర్ జుబేద,నాగరత్నమ్మ, రాధాబాయి,వల్లిపు లక్ష్మీదేవిలకు దుశ్శాలువాలుకప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో నేడు రాణిస్తున్నారని కొనియాడారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలను సన్మానించడం తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా మహిళలకు ఇష్టమైన రంగాల్లో వారు ఎదిగేలా తోడ్పాటు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు గురుస్వామి,సుంకేసుల బాదుల్లా,ఖాదర్ బాషా, వెంకటేశ్వర్లు,చేలో రవి, శ్రీనివాసులు,నరసింహ,నగర కమిటీ అధ్యక్షులు గొడుగునూర్ హరికుమార్, ప్రచార కమిటీ అధ్యక్షులు. రాణా ప్రతాప్,ఓబయ్య,చిన్న కుల్లాయప్ప,మునిరత్నం గౌడు తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు అండగా మంచి ప్రభుత్వం

-రాష్ట్రంలో మహిళలే మహారాణులు
-మహిళల భద్రత - అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ధ్యేయం
-సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకం
-అన్ని రంగాలలోనూ మహిళలకు సమాన ప్రాధాన్యత
-తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట,మేజర్ న్యూస్:సృష్టికి మూలమైన మహిళలకు సలాం కొడుతున్నామని,మహిళలకు అన్నివిధాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భద్రతతో పాటు వారిఅభ్యున్నతికి అండగా నిలిచే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిజగన్మోహన్రాజు తెలియజేశారు. ఆదివారం స్థానిక సి.టీ కళ్యాణ మండపం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని రాజంపేట సబ్ కలెక్టర్ భావన,కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్,బిజెపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు

మిగతా 2లో

## శ్రీ సౌస్వీ స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభం

-బ్యాంక్ మేనేజర్ ఎం.సురేష్

**కడప మేజర్ న్యూస్:** కడప నగరం మాచుపల్లి రోడ్డు అంజాద్ గోడౌన్నందు శ్రీసౌశి స్పోర్ట్స్ క్లబ్ ను నిర్వాహకులు పసల వీరాంజనేయులు ఎస్ఎండి హనీఫ్లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్యాంక్ మేనేజర్ సురేష్ హాజరై ప్రారంభించి మాట్లాడుతూ కడప నగర ప్రజలకు స్పోర్ట్స్ వల్ల తమ శారీరక లేదా పరిస్థితుల పరిమితులను దాటి గెలవడానికి చూస్తాయి. క్రీడాకారుల కూడా వైఫల్యం నుంచి గొప్ప విజయాలను సాధించిన స్ఫూర్తి క్రీడలలో ఉంటాయన్నారు. మనిషికి ఆరోగ్యంగా శారీరకంగా ఉండాలంటే ప్రతి రోజు స్పోర్ట్స్ ఆడితే పుల్లకంగా ఉత్తంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ అనిల్, హాకీ ప్లేయర్ యాసీన్, ప్లేయర్స్ హాకీ నేషనల్ ప్లేయర్స్ క్రికెట్ ప్లేయర్స్, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు అండగా మంచి ప్రభుత్వం



**(మొదటి పేజీ తరువాయి)**సాయిలోకేష్‌తో కలిసి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ భారతదేశానికి భరతమాత అనే పేరు ఉందని అంటే దేశంలో మహిళలకు ఎంత గౌరవం ఉందో ప్రపంచానికి తెలుసని,అటువంటి దేశంలో మహిళా పక్షపాతి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు సామాజికంగా,రాజకీయంగా,ఆర్థికంగా అండగా నిలిచే ప్రభుత్వం కొనసాగుతుండడం మహిళలకు మరింత శక్తిని ఇస్తుందని ఆయన తెలియజేశారు. మహిళలు సంతోషంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుందని,తద్వారా గ్రామం,రాష్ట్రం చివరకు దేశం కూడా బాగుంటాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మహిళల సంక్షేమం,అభివృద్ధి తోపాటు,మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పలు పథకాలు కార్యక్రమాలు రూపొందించి అమలు చేస్తుందని గుర్తు చేశారు.అన్ని రంగాల్లో మహిళలను ప్రోత్సహించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో పథకాల ద్వారా మహిళల చేతుల మీదుగానే కుటుంబం నడిచేలా పథకాలు ప్రవేశపెట్టి భరోసా కల్పించామని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ,విద్యా వ్యాపారం,రాజకీయం,సేవారంగం వంటి విభాగాల్లో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలియజేశారు.మహిళలు ముందంజలో నిలుస్తూ,సమాజానికి మార్గదర్శకులుగా చమర్తి కొనియాడారు.అంతకముందు రాజంపేట సబ్ కలెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ జయప్రకాష్ గారు మరి ప్రభుత్వ అధికారులతో కలిసి వివిధ శాఖల ఏర్పాటుచేసిన పలు రకాల స్టాళ్లను చమర్తి జగన్ మోహన్ రాజు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతలోనూ మహిళలదే అగ్రస్థానం

**కడప టౌన్, మేజర్ న్యూస్:**నగరంలోని 48వ డివిజన్ కృపా కాలనీలో న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిస్టర్ శాంతమ్మ తన తోటి మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అందరి సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ "సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, కేవలం మహిళలు గృహానికే పరిమితం కాకుండా, నేడు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, ముఖ్యంగా ఆధ్యాత్మిక సేవల్లోనూ, భక్తి మార్గంలోనూ మహిళలే ముందుంజలో ఉన్నారన్నారు. బైబిల్ లో కూడా స్త్రీలు దైవ కార్యాల పట్ల ఎంతో ఆసక్తి చూపారని కొనియాడారు. ఇంకా మహిళలు అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో పి.రవితేజ, కీర్తన, రోజా, శాంతిరాజు, రుద్రమ్మ, సరళ, సుగుణమ్మ, ఎల్లమ్మ, రమణమ్మ, నరసయ్య, దూపం పుల్లయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## " కేర్" లెస్

**(మొదటి పేజీ తరువాయి)ఉన్నవారిని ఇక్కడ నియమించేందుకు ఉన్నతాధికారులకు తీరిక లేకపోవడంతో పాపం పేదల వైద్యంపై ఇక్కడి వైద్యాధికారి డోంట్ కేర్ అంటూ వారి ప్రైవేట్ హాస్పిటల్ చాలా కేర్‌గా చూసుకుంటున్నారని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు.**

**కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పేదవానికి అతి ముఖ్యమైన అంశాలలో విద్యా వైద్యం చాలా ముఖ్యమైనది. విద్యా వైద్యాన్ని ఫ్రీగా అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రులను స్కూలు ఏర్పాటు చేశారు. అయితే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రినీ మాత్రం అటు ఉన్నతాధికారులు, పాలకులు గాలికి వదిలేసినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఇక్కడ ఉదయం పూట మాత్రమే వైద్యాధికారులు, మిగిలిన వైద్య సిబ్బంది దర్శనమిస్తారు. మధ్యాహ్నం నుండి మాత్రం ఎవ్వరి ఆనవాళ్లు ఇక్కడ కనిపించవు. కేవలం డ్యూటీ డాక్టర్ మాత్రమే దర్శనం ఇస్తారు. అలాగే రాత్రి వేళల్లో ఏదైనా జరిగితే మాత్రం సంబంధిత డాక్టర్లు కూడా ఫోన్ చేస్తే వచ్చే పరిస్థితుల్లో ఉంటారు తప్ప ఆసుపత్రిలో మాత్రం కనిపించారని పలువురు బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి నీ గాడిలో పెట్టాల్సిన ఉన్నతాధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇక్కడ వైద్యాధికారులు హాజరు కాకపోయినా హాజరైనట్లు సంపూర్ణ సహకారం అందిస్తుండడంతో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అడిగే వారు లేక పట్టించుకునే దిక్కు లేక ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పేదోడి వైద్యంపై తమకు మక్కువ లేదని, తాము బయట నిర్వహిస్తున్న ప్రైవేటు క్లినిక్లే తమకు ముఖ్యం అనేలా సందు దొరికితే చాలు ప్రైవేటు క్లినిక్‌లో తమ వైద్యంచేస్తూ బాగానే వెనకేర్చుకుంటున్నారు. ప్రభుత్వ వైద్యాధికారులుగా ఇక్కడ లక్షల రూపాయల్లో జీతం తీసుకుంటూ సేవలు మాత్రం తమ ప్రైవేట్ హాస్పిటల్లో చేసుకుంటూ అటు పేదవాడికి ఇటు ప్రభుత్వానికి ఒకేసారి ఆపరేషన్ చేస్తున్నారనీ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పైనుండి కిందిదాకా ప్రతి వ్యవస్థలోనూ నిర్లక్ష్యం రాజ్యమేలుతుందని, ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం వారిపై అందరూ కలిసి ఫిర్యాదులు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు తీవ్రగాయాలు అనిపించింది. ముఖ్యంగా ఈ ఆసుపత్రిలో చాలాకాలం నుండి పాతుకుపోయిన వైద్యాధికారుల వలనే ఇబ్బంది తలెత్తుతుందని, ఉన్నత వైద్యాధికారులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకుని రాజంపేటలో పేదలకు వైద్యం అందకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

### అనర్హులతో ఎక్సరే నిర్వహణ,,

రాజంపేట ఏరియా ఆసుపత్రిలో ఎక్సరే తీసే టెక్నీషియన్ లేకపోవడం వల్ల అర్హతలేని వారితో ఎక్సరే మెషిన్ ఆపరేట్ చూపిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎక్స్ రే ఆపరేట్ చేయాలి అంటే తగిన అర్హత అవసరం. ఇక్కడ ఉండే టెక్నీషియన్ వ్యక్తిగత గొడవల కారణంతో ఎక్సరే టెక్నీషియన్‌పై ఆరోపణలుచేసి అతడిని తొలగించడంతో అర్హతలేని జనరల్ డ్యూటీ అటెండర్లతో ఆ పని చేపిస్తున్నారు. జిడిఎలు ఒకవేళ మాకు ఎక్స్ రే తీయటం రాదు అంటే తీయటం రాకపోతే మెమో ఇవ్వటం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా అర్హత లేనివారితో ఎక్సరే తీపిస్తూ ప్రజల ప్రాణాలకు విలువలేకుండా చేస్తున్నారు. ఈ మధ్య ఎక్సరే పనిచేయకుండా మొరాయించడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ఇవన్నీ సరైన ఎక్స్ రే టెక్నీషియన్ లేకపోవడం వల్ల అని దానికి తగ్గ అర్హత కలిగిన వ్యక్తి లేకపోవడమే కారణం అని అర్హత లేని వారితో ఇలాంటి పనులు చేయించడం చూస్తుంటే పేదల వైద్యం అంటే రాజంపేట ఆసుపత్రిలోనూ, వైద్య ఉన్నతాధికారులకు ఎంత శ్రద్ధ ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

### ప్రశ్నిస్తే వేధింపులే,,

రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న కేర్ లెస్ వైద్యం పై ఎవరైతే ప్రశ్న వేస్తాడో అపుడు వారి మీద ఆసుపత్రి గ్రూప్ ఒకటి తమ ప్రతాపం చూపిస్తారని పలు సంఘటనలు నిరూపిస్తున్నాయి.ఇందుకు ప్రధాన సాక్ష్యం రాజంపేట ఏరియా ఆసుపత్రిలో రేడియోగ్రాఫర్ గా పని చేసిన కిరణ్ కుమార్ ను వేధించిన తీరు చూస్తే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం అవుతుంది. తనకి 15 నెలల జీతం రాలేదు అని అప్పటి కమీషనర్ వినోద్ కుమార్ కి పిర్యాదు చేస్తే అతని పై కక్ష కట్టడం, సరిగా డ్యూటీ కి రాని వారికి పూర్తి జీతం రావటం, రోజు వచ్చే అతనికి జీతం తగ్గటం పై అతను స్పందన లో జీతం కోసం ఫిర్యాదు చేస్తే ఎంక్వైరీ కి వచ్చిన అధికారులు అతను ఇచ్చిన కంప్లైంట్ వదిలేసి తిరిగి అతని మీద కంప్లైంట్ తీసుకొని అతనిపైనే చర్యలు తీసుకోవడం చూస్తుంటే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అవకతవకలు చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. డ్యూటీలకు రాకుండా ఎఫ్ఆర్ఎస్ లో ఎలా మేనేజ్ చేస్తున్నారో ఏవో కి తెలియాలీ. ఆస్పత్రిలో ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం కిరణ్ అనే ఉద్యోగినీ వేధించినట్లే మిగిలిన వారికి కూడా అదే గతి పడుతుందని హెచ్చరికలు జారీ కావడంతో అందరూ కలిసి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జీతాల కోసం వాడుకుంటున్నారు కానీ వైద్యం చేసే ఆలోచనలో ఎవరూ లేరనిది స్పష్టంగా అర్థం అవుతుంది. కిరణ్ అనే ఉద్యోగికి 2 సంవత్సరాల ముందు వచ్చిన నోటిఫికేషన్ లో అతని పై ఎటువంటి రిమార్క్ లేకపోయినప్పటికీ ఫైనల్ మెరిట్ లిస్ట్ లో మొదటి ఇద్దరు సభ్యులు కి ఉద్యోగం ఇచ్చిన తర్వాత 3వ వ్యక్తి అతనికి ఇవ్వకుండా 4వ వ్యక్తికి కర్నూలు లో వచ్చినప్పటి అతను తిరస్కరించడంతో 3వ పొసిషన్ లో ఉన్న కిరణ్ కి ఇవ్వకుండా 7వ పొసిషన్ లో ఉన్న అతనికి ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. అలా ఎలా ఇస్తారు అని స్పందనన్ లో పిర్యాదు చేస్తే డీఎంహెచ్ఓ వాళ్లు, డీసీఎస్ వాలకి ఫార్వర్డ్ చేశాం అని వాళ్ళను అడగండి అన్నట్లు తెలిపాడు. స్టేట్ లో ఇతని సమస్య పరిష్కారం అవుదు అని ప్రెసిడెంట్ మేడమ్ కి మే 23, 2025కి ఫిర్యాదు చేయడంతో అతని మీద అందరూ కలిసి ఆరోపణలు చేసి అతి తక్కువ జీతంతో పనిచేసే ఒక ఉద్యోగినీ ఇక్కడి నుంచి పంపించి వేశారు.

సెప్టెంబర్ నెల 4రోజుల జీతం కట్ అయింది అని ఫిర్యాదు చేస్తే పేపర్‌కి వచ్చింది అని కావలనే డిప్యుటేషన్ ప్రొద్దుటూరు వేసినట్లు కిరణ్ తెలియజేశారు. ఇక్కడ అతనికి న్యాయం జరగదు అని ప్రెసిడెంట్ ఆఫీస్ కి కలెక్టర్ ఆఫీస్ వాళ్ళను అతని సమస్యను ఫార్వర్డ్ చేయమని విన్నవించుకున్నట్లు తెలిపాడు. అతని వద్ద ఉన్న సాక్ష్యం అని చూపించినా అ ప్పటికీ ఏ పీ ఓ సి ఎస్ లో రేడియోగ్రాఫర్ ని అయినా కూడా కావాలనీ కాంట్రాక్ట్ ఉద్యోగం ఇవ్వకుండా తదుపరి ఆలస్యం చేస్తు తదుపరి నోటిఫికేషన్ లో చుస్తాంలే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారు అని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. మొత్తానికి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విధులకు రాకుండానే కొందరు హాజరు వేసుకుంటూ తమ ప్రైవేటు క్లినిక్ లో లక్షలు గడుస్తుంటే, ఇదేమని ప్రశ్నించినందుకు చిరుద్యోగిని కలిసి ఉన్నతాధికారులతో కలిసి వేధిస్తున్న వైనం చేస్తుంటే ఇది పేదల ఆసుపత్రి కాదు. మాయా ఆసుపత్రిగా మారిందని పలువురు విమర్శలుస్తున్నారు. అసలు అర్హత లేని వారి వద్ద నుండి ఎక్సరే లు తీయించి పేదలకు ఎలా వైద్యం చేయించాలనుకుంటున్నారో వైద్యాధికారులకే తెలియాలి. మొత్తానికి రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలను కేర్ చేయాల్సిన వారే కేర్ లెస్ గా వారి ప్రాణాలతో ఆడుకుంటున్నారు. అంతేలే పేదల ప్రాణాలంటే ఎవరికి లెక్క ఉంటుంది.

## బాధిత కుటుంబానికి యాభై వేలు వితరణ



**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు మండలంలోని ముసలిరెడ్డి పల్లె వాసి టీ నాగరాజు ఇటీవల అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది వారి సహచర మిత్రులు టెన్త్ క్లాస్ సోదరులు 30 మంది సభ్యులు కలిసి 51220 రూపాయలను నాగరాజు భార్య టి లచ్చమ్మకు అందించడం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. మా స్నేహితుల తరఫున బుస్కె శ్రవణ్ కుమార్ రెడ్డి, రవి కృష్ణ డబ్బులు అందజేయడం జరిగింది.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలి

**-రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్.ఐ మహబూబ్ బాషా**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తన తో జీవించాలని ప్రొద్దుటూరు టూ టౌన్ ఎస్.ఐ మహబూబ్ బాషా సూచించారు. ఆదివారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు నేరని యంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీ కుంటి గంగమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టకు విచ్చేయండి

**- విశ్రాంత డీఎస్పీ సుకుమార్ బాబుకి ఉప్పెనెల్లి గ్రామస్తుల ఆహ్వానం**



**రామసముద్రం,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం, రామసముద్రం మండలం,మాలేనత్తం పంచాయతీ, ఉప్పెనెల్లిలో ఈనెల 12,13 తేదీలలో శ్రీ కుంటి గంగమ్మ దేవస్థానంలో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని,ఈ ప్రతిష్టకు హాజరు కావాలని విశ్రాంత డీఎస్పీ,తెలుగుదేశం పార్టీ నాయకులు సుకుమార్ బాబుకి గ్రామస్తులు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మించామని అందులో భాగంగా 12వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటల నుండి మరియు 13వ తేదీ ఉదయం 6.15 నిమిషాల నుండి విశేష పూజలు నిర్వహించడమే కాకుండా పెద్దఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.ఈ వేడుకకు ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు,అందులో భాగంగానే సుకుమార్ బాబుని ఘనంగా సన్మానించి, ఆహ్వానించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ ఆలయాలు హిందూ సంస్కృతి,సాంప్రదాయాలకు నిదర్శనమన్నారు. ఆలయాల నిర్మాణంతో ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందన్నారు.ఆలయాల నిర్మాణం,అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.ఉప్పెనెల్లిలో వెలసిన కుంటి గంగమ్మ ఎంతో మహిమ కలదన్నారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి తప్పక హాజరవుతానని,అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు గంపల గంగరాజు,రవికుమార్,ఉప్పెనెల్లి గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కనుల పండువగా మాధవరాయ స్వామి బ్రహ్మోత్సవాలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పెద్దముడియం మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో వెలసిన మాధవ రాయ స్వామి తిరుణాల (బ్రహ్మోత్సవాలు) సందర్భంగా మాధవ రాయ స్వామివారిని ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మరియు తన సతీమణి రాధ అలాగే కూతూరు యమ్.వి.దివ్య శ్రీ తో కలసి కుటుంబసమేతంగా దర్శనం చేసుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి గోత్ర నామము చదివి పూజలు చేశారు. అనంతరం పూల మాల వేసి, దుశ్శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ రాయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపైన ఉండాలి అని సకాలంలో మంచి వర్షాలు కురిసి, పాడి పంటలతో రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం శివ పార్వతులను దర్శనం చేసుకుని, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి గోత్ర నామాలు చదివి పూజలు చేసి తదుపరి పూల మాల వేసి ఆశీర్వదించినారు. మాధవరాయ స్వామి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందినట్లు తెలిపారు. రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా కమిటీ పెద్దలు నిర్వహించారు.రథోత్సవం కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. రథోత్సవం ముందు భక్తి పారవశ్యంతో కోలాటాల నృత్యం చేశారు.గుడి అవరణం మొత్తం యల్ ఈ డి బల్బులతో,రంగుల కాంతులతో విరాజిల్లింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు విష్ణు, యస్.రతీశ్వర రెడ్డి,మీ సేవా నిర్వాహకులు,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగాలమ్మ 16వ వార్షికోత్సవం



**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండలం,అనంత సముద్రం పంచాయితీ ఎ. చెన్నామాంబాపురం అగ్రహారంలో ఆదివారం గ్రామ దేవత గంగాలమ్మ 16 వ వార్షికోత్సవశీ ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు.ఈ సందర్బంగా గంగాలమ్మ కు, సత్యమ్మ కు ప్రత్యేక అలంకారంతో పూజలు అభిషేకములు, హోమము, అర్చన, పొంగుపాళ్ళు, పూజాది కార్యక్రమములు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామ దేవత చల్లని చూపులతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అమ్మ వారి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరుగు తుందని వారు తెలియజేశారు.



## కోడిపుంజుల దొంగతనానికి ప్రయత్నం... కుక్క మొరగడంతో విఫలం

**- సీసీ కెమెరా ధ్వంసం**

**- బొలెరో వాహనంలో దొంగతనానికి వచ్చిన దుండగులు**

**- యజమాని ప్రతిఘటించడంతో తంసప్ బాటిల్లు విసిరి పరారైన దుండగులు**

**సంబేపల్లి మేజర్ న్యూస్:** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని సంబేపల్లి కస్పా పాతబస్టాప్ సమీపం, పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో శనివారంరాత్రి కోడిపుంజుల దొంగతనానికి గుర్తు తెలియని వ్యక్తులు తీవ్ర ప్రయత్నం చేశారు. కుక్క మొరగడంతో యజమాని లేసి లైట్ వేయగా వారి ప్రయత్నం విఫలమైంది. ఈ సంఘటన సంబేపల్లి కస్పా లో చోటు చేసుకుంది. వివరాల మేరకు సంబేపల్లి జాతీయ రహదారిపై శ్రీరాములు జనరల్ స్టోర్‌ను గిరి అనే యువకుడు నడుపుతున్నాడు. తమ షాపు పక్కనే విలువైన జాతి కోడి పెట్టలు, కోడిపుంజులను పెంచుకుంటూ ఉన్నాడు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బొలెరో వాహనంలో కోడిపుంజుల దొంగతనానికి వచ్చినట్లు తెలిపాడు. రాత్రి 12:30 గంటల ప్రాంతంలో నలుగురు వ్యక్తులు బొలెరో వాహనంలో వచ్చి తమ ఇంటి వెనుకన వాహనాన్ని నిలిపి కోడిపుంజుల దొంగతనానికి వచ్చారన్నారు. కోడిపుంజును పట్టుకుంటున్న సమయంలో కుక్క మొరగడంతో తాను లేచి లైట్ వేశానని కోడిపుంజును పట్టుకున్న వ్యక్తి కోడిని వదిలేసి కంచెదూకి బొలెరో దగ్గరికి పరిగెత్తాడని తెలిపారు. లైట్ వేసుకుంటూ వెంబడించడంతో మరో వ్యక్తి వారి దగ్గర ఉన్న తంసప్ బాటిళ్లు నాపై విసిరారన్నాడు. నేను కేకలు వేసి అరుస్తూ పరిగెత్తడంతో స్టార్టింగ్ లో పెట్టుకుని ఉన్న కారులో ఎక్కి పారిపోయినట్లు తెలిపాడు. వాహనానికి





నెంబర్ ప్లేట్ లేదని ప్లేట్ పైన నెంబర్ కనపడకుండా పసుపు పచ్చ కలర్ వేసినట్లు తెలిపాడు. పక్కనే హోటల్ ముందు ఉన్న సీసీ కెమెరానుగాని ఇంచి వేసినట్లు తెలిపారు. సీసీ కెమెరాను పరిశీలించగా నలుగురు వ్యక్తులు తమ ముఖాలకు మాస్క్ వేసుకొని వచ్చి సీసీ కెమెరాను ధ్వంసంచేసి ఆపైదొంగతనానికి పాల్పడినట్లు తెలిసిందన్నారు. ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు బాధితుడు గిరి తెలిపారు.పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ నిర్వహిస్తే దొంగతనాలు అరికట్టవచ్చని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో జాతీయ రహదారిపైనే దొంగతనాలకు పాల్పడుతున్నారంటే ఇక మారుమూల గ్రామస్తుల ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో దీనిని బట్టి అర్థమవుతుంది. కొత్త వ్యక్తుల సంచారం పైన పోలీసులు నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.విలువైనవి ఏమి కనపడిన వదిలే పరిస్థితిలో లేనట్లు తెలుస్తోంది.

## కుండ నీళ్లే శ్రేష్ఠం!

**- డీ హైడ్రెషన్ బారిన పడకూడదంటే కుండ నీళ్లు తాగాలి**

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ఎండలు మండుతున్నాయి కదూ! ఈ వేడి నుంచి సేద తీరాలి, డీ హైడ్రేషన్ బారిన పడకూడదంటే కుండనీళ్లు తాగాలి! ఎందుకంటారా కుండ నీళ్లు సహజసిద్ధంగా పొటాషియం, కాల్షియం మొదలైనవి విడుదలై శరీరానికి మేలు చేస్తాయి. వేసవిలో వడదెబ్బ సాధారణ సమస్య మట్టి కుండలోని ఖనిజాలు వడదెబ్బను నిరోధోస్తాయ్ని. మనం తినే ఆహారం ఆమ్లంగా మారి శరీరంలో విషాన్ని సృష్టిస్తుంటుంది. ఆల్కలిన్ స్వభావం కలిగిన కుండశ నీళ్లు దాన్ని నివారిస్తాయి. ఎసిడిటీ, గ్యాస్ట్రిక్ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ప్లాస్టిక్ బాటిళ్లలోని ఫ్రీజ్‌నీళ్లు హానిచేస్తాయ్ని రసాయనాల్లేని కుండనీరే శ్రేష్టం. ఈ వీటితో నాలుక తడారిపోవడం, కడుపు మంట, అజీర్ణం లాంటి సమస్యలు తలెత్తవ్ను కుండ నీరు శరీరంలో సమతుల్యతకు దోహదం చేస్తుంద్ని జీవక్రియను పెంచుతుంది. కుండలో నీళ్లు కొద్దికొద్దిగా ఆవిరవడం వల్ల చుట్టూ వాతావరణం కొంత చల్లబడతుంది. కరెంటు సాయంతో గాక సహజంగా చల్లబడే కుండనీరు దాహం తీర్చి, ఉపశమనం కలిగిస్తుంద్ని స్వచ్ఛంగా, తాజాగా ఉండే ఈ నేటికీ ప్రత్యేక రుచి, వాసన తోడవుతాయి. కావున ప్రతి ఒక్కరూ ఉండ నీళ్లు తాగడం శ్రేయస్కారం అని పెద్దలు తెలియజేస్తున్నారు



## నేషనల్ మీన్ కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపిక





**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** మండల కేంద్రం పిటీయంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న కే లక్ష్మి మహిధర్. కే ఉదయ్ కిరణ్ అనే విద్యార్థులు నేషనల్ మీన్-కమ్ మెరిట్ స్కాలర్షిప్‌కు పెద్దతిప్ప సముద్రం మండలంలో ఉతిర్ణత సాధించారు. ఈ విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్‌కు సెలెక్ట్ కావడం పట్ల వారి తల్లిదండ్రులతోపాటు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు టి.వేమ నారాయణ. ఎంఈఓలు ఎన్.నారాయణ. ఎస్.గౌస్ పీర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ విద్యార్థులకు 12వ తరగతి ఏడాదికి రూ12 వేల రూపాయలు స్కాలర్షిప్ ద్వారా వస్తుందన్నారు. అదేవిధంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ నిర్భందవిద్య లేకపోవడం, వలన ప్రభుత్వం పాఠశాలలో మంచి విద్యను అందించడం అలాగే తమ పిల్లలకు అన్ని విధాలుగా సహకరించిన జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఆర్టీపీపీ లో మెగా ఉచిత వైద్య శిబిరం



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డాక్టర్ ఎం.వి.ఆర్ ఆర్టీపీపీ ఆసుపత్రిలో ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకొని వృత్తి ఆరోగ్య శిబిరాన్ని పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివారం ఆస్పత్రి నిర్వాహకులు, ఇంచార్జ్ ఉదయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరం భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరంలో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్యులు టీబి, కంటి వైద్య పరీక్షలు, చర్మ వ్యాధుల పరీక్షలు, చెవి ముక్కు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరం నేటి నుంచి ఈనెల 13వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఆర్టీపీపీ సమావేశ భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితిని పరిరక్షించుకోవాలని కోరారు.

# గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా పోలీసు అధికారి ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు, రేణిగుంట డిఎస్పీ శ్రీ వై. శ్రీనివాస్ రావు ఆదేశాల ప్రకారం, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వజ్ర ప్రహర్ కార్యక్రమంలో భాగంగా రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు , రైల్వే కోడూరు అర్బన్ సీఐ చంద్రశేఖర్ లు ఆధ్వర్యంలో, ఓబులవారిపల్లి ఎస్సై శ్రీ పి. మహేష్,చిట్వేల్ ఎస్సై ఎస్ వినోద్, రైల్వే కోడూరు ఎస్సై శ్రీ ప్రసాద్ రెడ్డి రైల్వే కోడూరు రూరల్ సిబ్బందికలిసి పుల్లంపేట ఓబులవారిపల్లి మండలం వత్తులూరు వడ్డిపల్లి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా, నిల్వ ,వినియోగాన్ని అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు మరియు గృహాలను సమగ్రంగా తనిఖీ చేశారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేయడంతో పాటు సమాజంలో నేరాల పెరుగుదలకు కారణమవుతు న్నందున, వాటి నిర్మూలనకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు.అదేవిధంగా, ప్రజలకు గంజాయి అమ్మకం, నిల్వ వినియోగం చట్టవిరుద్ధమని, అలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అవగాహన కల్పించారు. గంజాయి సంబంధిత సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.అలాగే మహిళలపై నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు ,దొంగతనాల నివారణపై కూడా అవగాహన కల్పించారు.జిల్లాలో గంజాయి నిర్మూలన , శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహిస్తుందని అధికారులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి గంజాయి రహిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సిఐ లు కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ దంపతులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఈనెల 6వ తేదీ విజే ఫంక్షన్ హాల్లో వివాహ వేడుకలు జరిగాయి. మోపూరి దేవాలయాల చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి కుమారుడు ఓబుల్ రెడ్డి ధనుంజయ రెడ్డి శృతి దంపతులను ఆదివారం వేములలోని వారి నివాసంలో శాసన మండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆయన సతీమణి భూమి రెడ్డి ఉమా దేవి లు నూతన వధూవరులను ఆశీర్వదించారు

# బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

▪ విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా ▪ సొంత నిధులతో క్రికెట్ కిట్ పంపిణీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహం-2ను ఆదివారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని గదులు, వంటశాల మరియు పరిసరాలను స్వయంగా పరిశీలించిన ఆయన, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు కోడిగుడ్డు, పాలు మరియు ఇతర పోషకాహార పదార్థాలు విద్యార్థులకు సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో పరిశుభ్రత, తాగునీటి సరఫరా, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. అలాగే వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి , మంచి చదువుతో ఉన్నతస్థాయికిచేరుకోవాలనిసూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దు కోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.క్రీడలకు ప్రోత్సాహం క్రికెట్ కిట్ పంపిణీ : చదువుతో పాటు క్రీడల్లో కూడావిద్యార్థులు రాణించాలనే ఉద్దేశంతో, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన సొంత నిధులతో కొనుగోలు చేసిన క్రికెట్ కిట్టును విద్యార్థులకు అంద జేశారు. విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తి చూపడం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. క్రీడలుశారీరక ధృడత్వాన్ని ఇవ్వడమేకాకుండా,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆయన విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.



# 3కె రన్ కాంపిటీషన్లో మొదటి స్థానం సాధించి బంగారు పథకం సాధించిన పి.ఎస్.శివమల్లి రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:**

3 కె. రన్ కాంపిటీషన్ లో వైయస్సార్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిది ్దకుంట గ్రామానికి చెందిన అమ్మాయి పి.ఎస్. శివమల్లిరెడ్డి గోల్డ్ మెడల్ సాధించింది. మార్చి 8వతేది ఆదివా రం హైదరాబాద్ బంజారాహిల్స్ లో నిర్వహించిన జరిగిన 3 కె. రన్ 2026 పోటీలలో మొదటి స్థానం వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం దిద్దకుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్పగారి భాస్కర్ రెడ్డి, సావిత్రి ల కుమార్తె శివమల్లి రెడ్డి ఓపెన్ క్యాటగిరి 5 కిలోమీటర్ల పరుగుపందెంలోమెడల్ గెలుచు కుంది. ప్రముఖులు అభినందనలు తెలిపారు.ఓపెన్ క్యాటగిర వైయస్సార్ కడప జిల్లా అమ్మాయి పి.ఎస్. శివమల్లిరెడ్డికడపజిల్లా సింహాద్రిపురం మండలం దిద్దకుంట గ్రామానికి చెందిన పెద్ద సోమప్పగారి భాస్కర్ రెడ్డి, సావిత్రి ల కుమార్తె శివమల్లి రెడ్డి 3 కిలోమీటర్ల పరువు




పందెంలో బంగారు పథకం సాధిoచింది. అలాగే హైదరా బాదులోని గచ్చిబౌలిలో ఏడవ తేదీ జరిగిన పోటీలలో రెండో స్థానంలో నిలిచింది. శివమల్లిరెడ్డి బంగారు పతకం సాధిoచిన పట్ల పలువురు మేధావులు రాజకీయ నాయ కులు, అధ్యాపకులు భవిష్యత్తులో మరిన్నివిజయాలు సాధిoచాలనిమనస్ఫూర్తిగా ఆశీర్వ దించారు. శివమల్లిరెడ్డినిఅభినం దిం చిన అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి.

# ఎంపీ నిధులు కేటాయించి పులివెందులపై చిత్తశుద్ధిని చాటుకున్న వైఎస్ కుటుంబం

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యర్రగుడి పల్లిలో సిమెంట్ రోడ్డుకు మరో 50 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేసిన వైఎస్ జగన్, ఎంపీ అవినాష్ రెడ్డి స్థానిక యర్రగుడి పల్లిలో సిసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఈ రోడ్డు నిర్మాణం కోసం టెండర్లు పిలువగా అనివార్య కారణాల వలన కూటమి ప్రభుత్వం ఏర్పాటు తో పాడా నిర్వీర్యం కావడం ఎన్నో మార్లు అధికారులు సంబంధిత మంత్రుల వద్ద కు వెళ్లిన లాభం లేకపోవడంతో వైఎస్ మనోహర్ రెడ్డి,మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్ ఆధ్వర్యం లో కౌన్సిలర్ లు ఎంపి అవినాశ్‌రెడ్డికి జగన్‌మోహన్‌రెడ్డి కి విన్నవించుకోగా పట్టణంలోని భాకరా పురం, న్యాక్ బిల్డింగ్ సమీపంలో వున్న వైఎస్సార్ కాలనీ, యర్రగుడిపల్లి రోడ్లకు దాదాపు 2 కోట్ల ఎంపీ నిధులు కేటాయించడం జరిగింది పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని వైఎస్ మనోహర్ రెడ్డి మునిసిపల్ అధికారులకు సూచించారు.కార్యక్రమం లో ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ చిన్నప్ప,నూర్‌భాషాసంఘంమాజీరాష్ట్ర ఛైర్మెనఓతూర్ రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,



పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ లు కోడి రమణ, పురుషోత్తం, రాష్ట్ర నాయకులు చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, వైసిపి నేతలు రమణా రెడ్డి ,కృష్ణ మూర్తి సూరి , కనక, సమేవుల్లా, ప్రకాశం, యర్రగుడిపల్లి నాయకులు కార్యకర్తలు , కాంట్రాక్టర్ లక్ష్మి నారాయణ రెడ్డి పాల్గొన్నారు

# మహిళా అభివృద్ధికి, సాధికారతకు కృషి చేయాలి

– కరస్పాండెంట్ మేడా ప్రదీప్ కుమార్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మహిళా అభివృద్ధికి, సాధికారతకు ఐక్యంగా కృషి చేయాలని విజయ భారతి పాఠశాల కరస్పాండెంట్ మేడా ప్రదీప్ కుమార్ వెల్లడించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ రమణమ్మ, అవోపా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బిజిఎస్ నాగలక్ష్మి, ఏఎన్ఎం తులసి, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి తదితరులను శాలువ కప్పిఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకుంటే భవిష్యత్‌లోఉన్నతస్థానంలో తనకాళ్లపైతానే నిలబడతారన్నారు. మహిళా అంటే అద్భుతాలు సృష్టించే మహాశక్తి అని పేర్కొన్నారు. ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలోఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక క్షేత్రాలు ప్రశాంతాన్ని కలిగిస్తాయి

– శ్రీదుర్గాదేవిని తులసిరెడ్డి దర్శనం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రాలు మనిషికి ప్రశాంతాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఆదివారం శ్రీదుర్గాదేవిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక సాయినగర్ లో ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీదుర్గమ్మ దేవస్థానాన్ని ఆధ్యాత్మికత వాతావరణంలో నిర్మించడం, ప్రతిష్ట కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా. సుబ్రమణ్యం, రవీంద్రారెడ్డి, వెంకటేష, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మైదుకూరు మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం -2026 సందర్భంగా నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మైదుకూరు పట్టణంలో ఒనిపెంట రోడ్డు హెచ్‌సిసి హాస్పిటల్‌లో డాక్టర్ కె. శ్రీలలిత (ఎంబీబీఎస్)కు"నారిశక్తి పురస్కారం-2026"అవార్డు అందజేసి శాలువా, పుష్పమాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా నేస్తం సేవా సంస్థ సభ్యులుమాట్లాడుతూ శ్రీమతి డా.కె.శ్రీలలిత సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతను, ఇంకో వైపు హాస్పిటల్ డాక్టర్‌గాసామాజిక బాధ్యతను నిర్వహిస్తూ మహిళా అభ్యున్నతి సామాజిక సేవారంగంలో చేస్తున్న కృషి అమోఘం అని, విద్య, వైద్యం, సామాజిక సేవ , ప్రజాసేవ వంటి అనేక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారు. హాస్పిటల్‌కు వచ్చే పేషేంట్స్ ను తల్లిలా చూసుకునే ఆమె సమాజం పట్ల బాధ్యతలు నేర్పించడం లో కీలక పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేస్తంసేవాసమితిసభ్యులుకోగటం కొండారెడ్డి, మూడుమాల చెన్నకేశవరెడ్డి, ఏ1 కృష్ణ, ఆటో పాండు, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ కోట పోలేరమ్మ జాతర

### – ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ యనమల సుధాకర్



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలో రంపాడు రోడ్డులో వెలసిన శ్రీ కోట పోలేరమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. మేళా తాళాలతో, డప్పుల వాయిద్యాలతో, గుమ్మటి ఎద్దుల బండ్లతో, బోనాలతో పెద్ద ఎత్తున ప్రజలు పోలేరమ్మ దేవస్థానానికి తరలివచ్చి ముడుపులు చెల్లించుకొని దేవున్ని దర్శించుకున్నారు. కోటపోలేరమ్మకు బోనాలతో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.కోలాటాలతో, గుమ్మటాల బండ్లతో జాతర వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పోరుమామిళ్ల పట్టణ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులను ఏర్పాటు చేశారు.

## సేవా కార్యక్రమాలలో ఆదర్శనీయం స్వాతి చక్రపాణి..

### – ఆమె సేవలకై అవార్డు ప్రదానం చేసిన జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : సేవా కార్యక్రమాలలో మహిళ లోకానికి డాక్టర్ స్వాతి చక్రపాణి ఆదర్శంగా నిలుస్తున్నారని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లిలు ప్రశంసించారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ నందు అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను గుర్తించి అవార్డులను ప్రదానం చేశారు.మదనపల్లి కేంద్రంగా ధాత్రి ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికై కృషి చేస్తూ,ఆనంద నిలయం వృద్ధాశ్రమంతో వృద్ధులు అలనా పాలన చూస్తున్న డాక్టర్ స్వాతి చక్రపాణి సేవలు అమోఘమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా కొనియాడారు.కరోనా విపత్కర పరిస్థితుల్లో వందలాది మందికి నిత్యావసర సరుకులు అందజేసి అండగా నిలిచారన్నారు.అంతేకాకుండా మహిళలకు టైలరింగ్ శిక్షణ నేర్పించి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడం ద్వారా వారికి స్వయం ప్రతిపత్తి కల్పించారని గుర్తుచేశారు.అనేక అవార్డులు అందుకోవడమే ఆమె సేవలకు నిదర్శనమన్నారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి ధాత్రి ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మహిళా దినోత్సవం వేళ ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.సేవా కార్యక్రమాలలో తనకు సహాయ,సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఆమె స్పష్టం చేశారు.





# ఆర్టీసీ బస్టాండ్ పందులకు అడ్డా.!

## కనీస వసతులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

### – పట్టించుకోని ఆర్టీసీ అధికారులు

చిట్వేలి మేజర్ న్యూస్ : పందులకు అడ్డాగా ఆర్టీసీ బస్టాండ్ మారింది. పగలు పందులు సాయంత్రం అయితే మందుబాబులకు ఆ స్థావరం ఒక అడ్డగా మారింది. ప్రయాణికులు కనీసం ఈ వేసవి తాపానికి కాసేపు బస్సు కోసం వేచి చూడాలనుకున్న అక్కడ నిలబడలేని పరిస్థితి గుక్కడు మంచినీరు ఉండదు. ఫ్యాన్లు ఉండవు కనీసం కూర్చునేందుకు కుర్చీలు ఉండవు మూత్ర విసర్జన చేసేందుకు కూడా వీలులేని పరిస్థితిగా ఆ ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి తయారయింది. అది ఎక్కడ అనుకుంటున్నారా అది ఎక్కడో కాదు తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం నడి బొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి. ఆర్టీసీ అధికారులు రావడం హడావుడి చేయడం తప్ప ప్రయాణికులకు కావలసిన వసతులు చూపించడంలో విఫలమయ్యారనే చెబుతున్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని బస్సులపై రాతలు రాసేది కాదు కనీసం ఆర్టిసి బస్టాండ్ దగ్గర బస్సు కోసం వేచి చూసే ప్రయాణికులకు కనీస వసతులు కల్పించకపోవడం దురదృష్టకరమని బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులు ముక్కున వేలు పట్టుకొని దుర్గంధం తాళలేక మరోవైపు పందుల స్వైర విహారం వాటిని చూస్తూ అక్కడ నిలుచుకోలేక నానా కష్టాలు పడుతున్నారు. ఈ కష్టాలు ఆర్టీసీ అధికారులు చూసినప్పుడు కాదు అది అనుభవిస్తే తెలుస్తుందని ప్రయాణికులే అంటున్నారు. ఆదివారం, ఉదయం అక్కడ వేచి ఉన్న మహిళలు వారి ఆవేదనను వెళ్ళబుచ్చారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ఈ ఆర్టీసీ బస్టాండ్ తలరాత మారలేదని ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చొని ఉన్న ప్రయాణికులు వాపోయారు. రోజుకు వందలాదిమంది ప్రయాణికులు వేచి ఉండవలసిన ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి ఇలా తయారైతే ఎలా అని ప్రయాణికులు ఆ బస్టాండ్ పరిస్థితిని చూసి చి కొట్టే పరిస్థితి ఏర్పడింది. పలుమార్లు పలు విధాలుగా దాన్ని అభివృద్ధి పరచాలని స్వచ్ఛంద సంస్థ కు సంబంధించిన వారు ఎన్నో ప్రయత్నాలు చేశారు వారు కూడా విసిగిపోయారు. ఆర్టీసీ బస్టాండ్ ఉన్న ప్రాంతంలో నివాసాలు ఉంటున్న ప్రజలు అక్కడ జరుగుతున్న విధానాన్ని చూసి ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. ఈ ఆర్టీసీ బస్టాండ్ పై ఆర్టీసీ అధికారులకు కొత్తవి కాదంట ఇవన్నీ వస్తూ ఉంటాయి ఏమైతాదిలే అని నిర్లక్షణ ధోరణితో ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్నారన్నది ప్రయాణికులు స్థానికుల వాదన. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చూడవచ్చు చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తుల వైపు చొరవ చూపాలని ప్రయాణికుల ఇక్కట్లు పందుల స్వైర విహారం వలన విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని కనీస వసతులను ఏర్పాటు చేసి సాయంత్రం మందుబాబులకు అడ్డాగా మారిన ఈ ప్రాంతాన్ని ఈ ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచి ప్రజలకు సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతున్నారు.

## టిటిడి ఈవో నీ కలిసిన శ్రీశైలం ఆలయ చైర్మన్



రాజంపేట,మేజర్ న్యూస్; టిటిడి నూతన ఈవోగా ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం చేత నియమింపబడిన ముద్దా రవిచంద్ర ని తిరుమలలో వారి క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రము ప్రసాదాల అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అలాగే గతంలో దోర్నాల వద్ద టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించాల్సిన డార్మెటరీ మరియు చౌల్ట్రీ గురించి వారితో చర్చించడం జరిగింది. నెక్స్ట బోర్డు మీటింగ్లో దానిమీద చర్చిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. అందుకు ఆలయం తరఫున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈఓ వెంకయ్య చౌదరి ని వారు క్యాంప్ ఆఫీసులో కలిసి స్వామి అమ్మవార్ల వస్త్రము ప్రసాదము అందజేయడం జరిగింది.

## మహిళా సాధికారతకు నిలువుటద్దం.. మన కూటమి ప్రభుత్వం! బీటెక్ రవి

పులివెందుల మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పులివెందుల మున్సిపాలిటీలోని న్యాక్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న xూూ ఆడిటోరియం నందు ఏర్పాటు చేసిన సభలో పాల్గొని, మన ఆడబిడ్డలందరికీ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం కోసం మన ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలను తెలియజేయడం జరిగింది. 2029 నాటికి చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు చేసి, పాలనలో వారిని భాగస్వాములను చేసేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. అప్పట్లోనే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి, వారిని ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేసిన ఘనత మన ఆరాధ్య దైవం, స్వర్గీయ నందమూరి తారకరామారావు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టి, వారిని సర్పంచులుగా, కౌన్సిలర్లుగా, ఎమ్మెల్యేలుగా తీర్చిదిద్దిన విజన్ ఉన్న నేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ 'తల్లికి వందనం' ద్వారా తల్లులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం. మన నియోజకవర్గంలోని 41 వేల మంది డ్వాక్రా సోదరీమణుల అభివృద్ధి కోసం 'ఉన్నతి' వంటి పథకాల ద్వారా ఈ ఏడాది ?278 కోట్లను కేటాయించడం జరిగింది. మహిళల రక్షణ విషయంలో మన ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడదు. ఆడబిడ్డల పట్ల అనుచితంగా ప్రవర్తించే వారిపై పోలీసు యంత్రాంగం ద్వారా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

కడప మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభ సందర్భంగా బిజెపి ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ ఆదేశాల మేరకు ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు తనతల సురేష్ సలహాల మేరకు. బిజెపి ఎస్సీ మోర్చా నిర్వహిస్తున్న. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని కడప జిల్లా అధ్యక్షులు పుట్టుకే.వెంకటరమణ ఆధ్వర్యంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికు ఎస్సీ మహిళలందరికీ చీరలు మెమొంటో ఇచ్చి మహిళలను అందరినీ ఘనంగా సత్కరించడం జరిగినది.ముందుగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి ముఖ్య అతిధులుగా కడప జిల్లా అధ్యక్షులు జంగిటి.వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు. మహిళలందరూ వారి సమస్యలు జిల్లా అధ్యక్షుల వారి కి తెలియజేశారు. కడప జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎన్.లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి సుమతి, ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, మైనార్టీ మోర్చా. ఎస్టీ మోర్చ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అందరూ పాల్గొన్నారు..



# సీత రాములకు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాచమల్లు



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు పురపాలక సంఘం 39వ వార్డులోని హనుమాన్ నగర్ 4వ వీధిలో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ దేవస్థానం విగ్రహ ప్రతిష్ట ఆదివారం జరిగింది. వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి శ్రీ సీత రాముల కళ్యాణానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ముత్యాల తళంబ్రాలు స్వామి వారికి సమర్పించి, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజి కుటుంబ సభ్యులు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, 39వ వార్డు చింపిరి అనీల్, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, రాజుపాలెం సీనియర్ నాయకులు వెలవలి శేఖర్ రెడ్డి మరియు వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా రైతుకు ఘన సన్మానం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాదగిరిరాజమ్మ అనే మహిళ రైతుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డి ఆదివారం ఘన సన్మానం చేశారు.రాష్ట్రంలో సమస్త మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.సంబేపల్లి మండలం రౌతు కుంట గ్రామం బోయపల్లె కు చెందిన మహిళా రైతు యాదగిరి రాజమ్మకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ అంటే బానిస కాదని ఒక స్త్రీ శక్తి స్వరూపం లాంటిది అన్నారు. మహిళలు తలుచుకుంటే ఏ రంగాలలో అయినా వారి ప్రతిభను నిరూపించుకోగలరు అన్నారు.ప్రతిరంగంలోనూమహిళకు అవకాశం కల్పించాలని తెలియజేశారు. పైలెట్ ను మొదలుకొని కండక్టర్ వరకు ప్రతి రంగంలోనూ మహిళలు తమ ప్రతిభను చూపుతూ ముందుకు వెళుతున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలోఏరియా కార్యదర్శి హరినాథ్ నాయుడు, రైతులు ఆదెమ్మ, పార్వతమ్మ, యాదగిరి శైలజ, యాదిగిరి లక్ష్మయ్య, మల్లాపురం సుబ్బయ్య, వై బాబు, యాదగిరిఈశ్వరయ్య,శ్రీనివాసులు,చిన్న గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తోటి మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం పార్టీ పీలేరు మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ

**పీలేరు మేజర్ న్యూస్:** ప్రతిచోట తమదైన శైలిలో గుర్తింపుని ఏర్పరచుకొని ప్రపంచాన్ని పాలిస్తున్న మీ కలలు ఆకాశాన్ని తాకాలని మీరు ఇష్టపడే ప్రతిదీ సాధించాలని మీ విజయాలు మనందరికీ స్ఫూర్తిదాయకం కావాలని ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం అంటూ ఇటు కుటుంబ బాధ్యతల్లో సమాజ ప్రగతిలో తమ వంతు అహర్నిశలు శ్రమిస్తున్న ఆడబిడ్డలకు మహాశక్తి పథకాలతో మరింత తోడ్పాటును అందించి సంపూర్ణ మహిళా సాధికారిత సాధించే దిశగా కూటమి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని.అమ్మగా ప్రేమను చెల్లిగా తోడును భార్యగా బాధ్యతలు పంచుతూ ప్రతిరూపంలోనూ ప్రపంచాన్ని నడిపిస్తున్న మహిళామూర్తులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆకాంక్షించారు.



# పీలేరు హెరిటేజ్‌లో మహిళా దినోత్సవం పాడి రైతులకు ఘన సన్మానం



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరులో మహిళా పాడి రైతులను ఘన సన్మాన, సత్కారాలు లభించాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక హెరిటేజ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో మేనేజర్ శివకుమార్ సంస్థ ద్వారా మహిళా పాడి రైతులు, మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి స్వీట్స్ అందించి గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. కుటుంబ ఆర్థికాభివృద్ధికి మహిళా రైతులు చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు ఆదర్శంగా నిలుస్తూ, సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని ఆయన కొనియాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పాడి రైతులనుగౌరవించడంఆనందంగాఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ స్వరణ్ రాజ్ నాయక్, హెరిటేజ్ ఉద్యోగులు, సిబ్బంది, పలువురు మహిళా పాడి రైతులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆధ్యాంతం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# రాష్ట్రీయ పోషణ మాసం-2026 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం నిర్వహించిన రాష్ట్రీయ పోషణ మాసం-2026 కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పలు రకాల వస్తువులను ప్రదర్శించిన స్టాల్స్ ను ఆయన సందర్శించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా పరిషత్ సిఈఓ & ప్రొద్దుటూరు స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తలారి పుల్లయ్య, మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, ఎంపిడివొ సూర్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో రైతు మృతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం మహానంది పల్లె గ్రామానికి చెందిన దారంచలపతి గుండెపోటుతో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన భార్య, కుమారుడు మృతి చెందగా కుమారుని పిల్లలను ఆయనే పోషిస్తున్నట్లు సమాచారం.. ఆయన మృతి చందడంతో పిల్లలు రోడ్డున పడ్డారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబాన్ని ప్రభుత్వంఆదుకోవాలనిపలువురు కోరుతున్నారు.

# టైలరింగ్ సెంటర్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

### నేటి నుండి మూడో బ్యాచ్ ప్రారంభం




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్లలోని మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలోని బ్రయాన్స్ టైలరింగ్ సెంటర్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టారు.టైలరింగ్ సెంటర్‌లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న రెండవ బ్యాచ్ మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఉపాధి అవకాశాలకు సర్టిఫికెట్లు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు ఆకాంక్షించారు.
నేటినుండి మూడో బ్యాచ్ ప్రారంభం...టైలరింగ్ మూడవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించబోతున్నట్లు ఈ వేదికపై అధికారికంగా ప్రకటించారు. సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న పలువురు మహిళలను గుర్తించి, వారిని ఘనంగా సత్కరించారు. మహిళలు తయారు చేసిన హస్తకళలను ప్రోత్సహించే ఉద్దేశంతో మదర్ థెరెసా ఫౌండేషన్ నూతనంగా రూపకల్పన చేసిన " ఎం టి ఎఫ్ క్రాఫ్ట్స్ గ్యాలరీ" ని ప్రారంభిస్తూ లోగో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మదర్ థెరెసా ఫౌండేషన్ అడ్మినిస్ట్రేటర్ అదూరి ఆరోగ్య రాణి , మాజీ చిత్తా రోస్లీనా , ఫౌండేషన్ నిర్వాహకులు చిత్తా రవి ప్రకాష్ రెడ్డి , చిత్తా గిరి ప్రణీత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు.ఈ వేడుకలో చిత్తా మేరీ ప్రజ్వల రెడ్డి, కశ్యం గురు లక్ష్మి, ఫౌండేషన్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మిట్స్ వర్శిటీకి డిజిటల్ స్కిల్లింగ్ ఎక్స్ లెన్స్ అవార్డు

### - ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి హర్షం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక (డిజిటల్ స్కిల్లింగ్ ఎక్స్ లెన్స్ అవార్డు) లభించినట్లు ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు.ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో మిట్స్‌యూనివర్సిటీఉపకులపతిడాక్టర్ సి.యువరాజ్ఈఅవార్డుఅందు కున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్ డిజిటల్ భారత్ టాలెంట్ కాన్ క్లేవ్ - 2026 కార్యక్రమంలోభారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్‌సమాచారసాంకేతిక మంత్రిత్వ శాఖ (మెయిటీ)ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్‌స్కిల్స్ ప్రైమ్‌కార్యక్రమంలో భాగంగాఈఅవార్డునుఅందుకున్నట్లుఆయనతెలిపారు.ఈఅవార్డు అందుకో వడం తమయూనివర్శిటీకి గర్వకారమన్నారు.అవార్డుఅందజేసిన నాస్కామ్ సంస్థకు మిట్స్‌ఫౌండర్ అండ్‌ఛాన్సలర్‌డాక్టర్‌ఎన్.విజయభాస్కర్‌చౌదరి,ప్రో - ఛాన్సలర్‌ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌కీర్తినాదెళ్లకృతజ్ఞతలు తెలియజేశారు.

# హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పత్తికొండ జితేంద్ర రావుకు ఘనసన్మానం

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట పట్టణంలో పత్తికొండ కుటుంబం చేస్తున్న సేవలను గుర్తించిన హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏపీ అండ్ తెలంగాణ విజిలెన్స్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి,అన్నమయ్య జిల్లా విజిలెన్స్ సెల్ డైరెక్టర్ ఎం.ఆదినారాయణ మరియు చిన్ననాటి మిత్ర బృందం కలసి పత్తికొండ జితేంద్ర రావును ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తనకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మా చిన్ననాటి మిత్రుడు పత్తికొండ జితేంద్ర రావు కుటుంబం బి.కొత్తకోట పట్టణంలో గత కొన్ని దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తోందని ఈ సందర్భంగా చిన్ననాటి మిత్ర బృందంతో కలిసి ఘనంగా సన్మానించుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల మా స్నేహబంధం మరింత బలపడుతుందని తెలియజేశారు.జితేంద్ర రావు మాట్లాడుతూ తోటి మిత్రులచే హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ఇండియాఅవార్డ్ అందుకోవడం చాలా



ఆనందం కలిగిస్తోందన్నారు.కార్యక్రమంలో తోటి మిత్రులు మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి,ఆనంద రెడ్డి,శ్రీనివాసఆచారి,డాక్టర్‌బాబ్జాన్, పెన్నయ్య, సుబ్బిరెడ్డి,జనార్ధన్ రెడ్డి,అరుణ,రాణి పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ సారమ్మను సత్కరించిన కుమారులు



కలసపాడు:మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ఓద్దెపొగు సారమ్మ ను ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం తెల్లపాడు ఘనంగా సత్కరించారు. ఈమె వయస్సు 95 సంవత్సరాల వయస్సు లో ఉషారు గా ఉంటూ కర్ర సహాయం లేకుండా కూడా నడుస్తుందని తెలిపారు. ఈమె1996 నుండి 2001 వ సంవత్సరంలో కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో పంచాయతీ సర్పంచిగా గెలిచారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించి తెల్లపాడు పంచాయతీలోని కొండపేట దూలశీవారిపల్లె తెల్లపాడు గ్రామాలలో యస్ సి, ఎస్ టీ గ్రామాలలో సిమెంట్ రోడ్లకు మోరీల నిర్మాణానికి ఎంతో త్రాగు నీటికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సేవలను గుర్తించి ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెను ఘనంగా అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆర్డీవో చంద్రమోహన్..



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలోని బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం బద్వేల్ ఆర్డీఓ చంద్రమోహన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నితేష్ రెడ్డి , ఏపీ షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియర్ మరియి ఇతర పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకొని వారి హార్ధిక అభివృద్ధి పరచు కోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పలువురి మహిళలకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా కుటుంబ సభ్యులు ఇతర ఉన్నత అధికారులు పాల్గొనడం జరిగింది.

## అభివృద్ధి పథంలో గొంటువారిపల్లె గ్రామపంచాయతీ

కాశి నాయన మేజర్ న్యూస్ : మండలంలోని గొంటువారి పల్లె గ్రామంలో అన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోయేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ నాయకుడు కొండా రామ సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాట్లు భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు అన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ దారులు ప్రతి నెల 1వ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి విద్య, వైద్య, సామాజికపరంగా అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వేకోడూరు పట్టణంలో ఆర్యవైశ్య భవనం నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముక్కా వరలక్ష్మి, ముక్కా సాయి వికాస్ రెడ్డి.మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది..ఇదే కూటమి లక్ష్యం-- ముక్కా వరలక్ష్మి మహిళల శక్తి దేశ ప్రగతికి మార్గదర్శి -- మహిళా దినోత్సవంలో ముక్కా వరలక్ష్మి సందేశం, రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్య వైశ్య భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి లిరైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లిముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలకు విద్య, ఉపాధి అవకాశాలు పెరిగినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం మరియు సమాజం కలిసి పనిచేయాలని ఆమె సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల కృషి, త్యాగాలను గుర్తు చేసే ప్రత్యేక దినమని ఆమె అన్నారు. కార్యక్రమంలో మహిళలను సత్కరించి అభినందనలు తెలిపారు.అలాగే మహిళా సాధికారతకు పునాది వేసింది స్వర్గీయ నందమూరి తారక రామారావు గారని మరియు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కృషిని గుర్తు చేసుకున్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. డ్వాక్రా మహిళల రుణ పరిమితిని




రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచి, ఎస్సీ--ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు."తల్లికి వందనం" పథకం ద్వారా 67 లక్షల మంది తల్లులకు రూ.10 వేల కోట్లను నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు మహిళలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయని అన్నారు.మహిళల భద్రత, ఆరోగ్యం, విద్యకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా లిముక్కా వరలక్ష్మికి మొమెంటో ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ,రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి , పుష్పలత వసుంధర, గునిశెట్టి భ్రమరాంబ, వైశాలి చైతన్యశ్రీ, మహిళలు, ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు,

# వైభవంగా శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

## - హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కోరిన కోర్కెలు తీర్చే శ్రీ పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు.మదనపల్లె పట్టణం సిటిఎం రోడ్డు శివాజీ నగర్ వెలసిన శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం కన్నుల పండుగగా జరిగింది.శుక్రవారం,శనివారం,ఆదివారం మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా,పూజలు,జపాలు,హోమం నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు,శివాజీ నగర్,చీకలగుట్ట ప్రజల ఆత్మీయ ఆహ్వానం మేరకు మదనపల్లె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ముందుగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు.ఇందులో భాగంగా రెడ్డీ సాహెబ్ ను ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.వేదపండితులు ఆశీర్వదించి, తీర్ధప్రసాదాలు అందజేశారు.ఆలయ నిర్మాణంలో రెడ్డీ సాహెబ్ ఇచ్చిన ప్రోత్సాహం, సహకారం మరువలేనిదని వారు కొనియాడారు.ఈ సందర్భంగా రెడ్డి



సాహెబ్ మాట్లాడుతూ భక్తుల నమ్మకం,విశ్వాసానికి ప్రతీకగా శ్రీ పోలేరమ్మ తల్లి నిలుస్తుందని,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షులు మహబూబ్ పీర్,శరత్ కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ద్వారకనాథ్ రెడ్డి, ఎస్కే రెడ్డప్ప, ఇస్మాయిల్ గంగరాజు,గురు భాస్కర్, అశోక, నాగరాజు వెంకటేష్ తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మైదుకూరు మేజర్ న్యూస్: వాసవి క్లబ్ అండ్ వనితక్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మైదుకూరు పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ మీనాక్షి స్టేషన్ పారిశుద్ధ కార్మికురాలు లక్షుమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమమునకు అవకాశం కల్పించిన మైదుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ చిరంజీవి గారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు సందిపూటి సతీష్,వనితా క్లబ్ అధ్యక్షురాలు లేపూరు లక్ష్మీదేవి. దొంతు సుబ్రమణ్యం, బల్లాన్ని చెన్నకేశవ ప్రసాద్, పబ్బతి గోపాల్, శుభకర్, సురే సుబ్బరాజ,కోట అశోక్ కుమార్, యెలిశెట్టి ప్రసాద్ వంకదార రవిప్రసాద్, పుట్టా శివ, కరమల పూటి సుబ్బరాయుడు, ఇమ్మిడిశెట్టి సతీష్, బొగ్గరపు ప్రసాద్, చింతకుంట కిషోర్, ఆర్యవైశ్య సభ సభ్యులందరూ వాసవి క్లబ్ సభ్యులందరూ వనిత క్లబ్ సభ్యులందరూ పాల్గొని ఘనంగా సన్మానించారు.



## ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఏఫ్ ఏన్ ఓ రామ సుబ్బమ్మను సత్కరించిన రిమ్స్ సిబ్బంది

కలసపాడు:మేజర్ న్యూస్: పిట్టు గుంట గ్రామానికి చెందిన ఏఫ్ ఏన్ ఓ రామసుబ్బమ్మ ను ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం రిమ్స్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈమె రిమ్స్ లో గత నాలుగు సంవత్సరాల నుంచి ఎఫ్ఎన్ఓ గా విధులు నిర్వహిస్తున్నది ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సేవలను గుర్తించి ప్రపంచ మహిళా దినోత్సవం సంద ర్భంగా ఆమెను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మదనపల్లె పురవీధుల్లో ఉప్పొంగిన మహిళా చైతన్యం

## - వాకథాన్‌లో అడుగులు కలిపిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మదనపల్లె వీధుల్లో మహిళా చైతన్యం వెల్లివిరిసింది.అన్నమయ్య జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిర్వహించిన మహిళా వాకథాన్ వేడుకలు అంబరాన్నంటాయి.మహిళా శక్తిని చాటేలా,వారి భద్రత పట్ల అవగాహన కల్పించేలా నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి  మిషన్ కాంపౌండ్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు.మహిళలతో కలిసి అడుగులేసిన ఎస్పీ 2 కిలోమీటర్లు నడిచి వారిలో ఉత్సాహాన్ని నింపారు.బిటి కళాశాల వరకు సాగిన వాకథాన్ అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలను ఏడిపిస్తున్న ఆకతాయిలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులు చేసిన నాటక ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదన్నారు.మహిళలకు ఎక్కడైనా,ఏ సమయంలోనైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారని,వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ఏ శక్తినైనా అణిచివేసేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారన్నారు.శక్తి టీమ్స్,శక్తి యాప్,112 నంబర్ సేవలను మహిళలు వినియోగించుకోవాలన్నారు.వాకథాన్‌లో చురుగ్గా పాల్గొని లక్ష్యాన్ని చేరుకున్న 10 మంది మహిళలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.వారికి జ్ఞాపికలను, బహుమతులను అందజేస్తూ స్ఫూర్తిని నింపారు.బహుమతులు అందుకున్న వారిలో విద్యార్థినులతోపాటు గృహిణులు కూడా ఉండటం విశేషం.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి, సీఐలు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, అధిక సంఖ్యలో మహిళలు, పోలీసులు పట్టణ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా బెటాలియన్‌లో మహిళా దినోత్సవం

## - కమాండెంట్ ఆనంద్ రెడ్డి

సిద్ధవటం, మేజర్ న్యూస్; మహిళలు లేనిదే సృష్టి లేదని ఏపీఎస్పీ పటాలయం కమాండెంట్ ఆనంద్ రెడ్డి తెలిపారు సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఏపీఎస్పీ పోలీస్ పటాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ముగ్గుల పోటీలు మ్యూజికల్ చైర్ పోటీలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కమాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రంగాలలో మహిళలు రాణిస్తూ పురుషులకు సమానంగా ఉన్నారని మహిళలు లేనిదే సృష్టి లేదని మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలిపారు అటవీ క్షేత్ర అధికారి కళావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శక్తిగా ఎదగడానికి అన్ని విధాలుగా సహకరిస్తుందని దిశా యాప్ ద్వారా మహిళలకు ప్రత్యేక రక్షణ తీసుకొచ్చారని రాష్ట్రపతిగా ఒక మహిళకు కేటాయించడం మహిళలకు ఇచ్చిన గౌరవం అని రాష్ట్ర మంత్రులుగా మహిళలు పాలన అందిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మహిళల ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష..!

## - మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.. - టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి..





బద్వేల్ మేజర్ న్యూస్ : మహిళల ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి శ్రీరామరక్ష అని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలో మహిళల గౌరవం, సాధికారతకు ప్రతీకగా వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉంది అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళలకు సమాన హక్కు కలిగి ఉండాలని ఉద్దేశంలో స్థానిక సంస్థలో గాని అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్నత పదవులు అలంకరించాలని దృఢ సంకల్పంతో ప్రత్యేక రిజర్వేషన్లు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రధాని మహిళలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చే విధంగా రాష్ట్రపతిని నిరుపేద అయిన మహిళను రాష్ట్రపతిగా నియమించి నియమించడం పట్ల కూటమ ప్రభుత్వానికి మహిళల పట్ల విధేయత ఉన్నది ఇందుకు నిదర్శనం అన్నారు.మహిళల సాధికారత, గౌరవం మరియు ఆర్థిక స్వావలంబన కోసం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులుపేర్కొన్నారు.కార్యక్రమా నికి విచ్చేసిన ప్రతి మహిళకు పసుపు--కుంకుమతో పాటు చీరలు అందజేసి, భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. మహిళల ఆనందం, వారి ఆశీస్సులు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి.ఈ కార్యక్రమంలో , నియోజకవర్గ చైర్మన్ ముక్తియార్ గారు, బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ గారు, డీఎల్డీఓ ఆదిశేషయ్య పెద్ద సంఖ్యలో మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా శక్తికి కూటమి ప్రభుత్వ అండ

## స్వయం సహాయక సంఘాల మహిళల చైతన్య సదస్సులో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: మహిళా శక్తికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిడిపి పొలిట్ సభ్యుడు టిడిపి పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని మేడ కన్వెక్షన్ సెంటర్లో ఆదివారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాల మహిళల చైతన్య సదస్సుకు ముఖ్య అతిథులుగా కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి, శ్రీనివాసరెడ్డి విచ్చేసి, వేదికపై కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన నిధులు చెక్కులను మహిళలకు వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వలంబన కోసం కట్టుబడి ఉందని, వారి ఎదుగుదల రాష్ట్ర ప్రగతికి మూలమని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి, అధికారులు, టిడిపి కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

# మంచికి కుల మతాలు లేవు..

## - అడుగడుగునా చమర్తికి ఘన స్వాగతం....- మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

## - నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



ఒంటిమిట్ట,మేజర్ న్యూస్;మంచి చేయడానికి కులమతాలతో పని లేదని,భారతదేశం లో అన్ని మతాలు ,కులాలు వ్యక్తులు అన్నదమ్ములు అని ,కలిసి ఉంటే అందరం బాగుంటామని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం నాడు ఒంటిమిట్ట మండలం,సాలాబాదు గ్రామం నందు పర్యటిస్తూ పార్టీ నాయకుడు సాలాబాదు బుజ్జి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ మాసం పవిత్ర మాసం అనీ, రంజాన్ మాసంలో  కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడతారని,మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని చమర్తి అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొంది,లౌకిక విలువలు కాపాడుతూ,ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని చమర్తి జగన్ మోహన్ రాజు ఆకాంక్షించారు. అనంతరం అక్కడే ప్రజా సౌకర్యార్థం త్రాగునీటి మరియు సాగునీటి అవసరాల నిమిత్తం నూతన బోరు వేయించగా నేడు మోటార్ను ప్రారంభించారు.అంతకుముందు గ్రామంలో పర్యటించిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి భారీ గజమాలతో గ్రామ టిడిపి నాయకులు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పెద్ద ఎత్తున ఒంటిమిట్ట సిద్ధవటం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, ముస్లింలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గ్యాస్ ధరలు పెంచి వంటింట్లో మంటలు పెట్టిన మోడీ -చంద్రబాబు

### - ఆంధ్రాలో కూటమి సర్కారా లేక ట్రంప్ సర్కారా - ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ :** మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరల పెంపు అన్యాయం అని, గృహ వినియోగ గ్యాస్ పై రూ.60, కమర్షియల్ సిలిండర్‌పై రూ.115 పెంచటం దారుణమని, గ్యాస్ ధరల పెంపుతో ద్రవ్యోల్బణం పెరిగి ప్రజలపై మరింత భారం పడుతుందని, -గ్యాస్ ఎంత వాడాలో ప్రభుత్వమే నిర్ణయించడం దుర్మార్గం అని,రంజాన్, ఉగాది, శ్రీ రామనవమి, ఈస్టర్, గుడ్ ఫ్రైడే వంటి పండుగల సమయంలోగ్యాస్‌పైఆంక్షలు విధించడం ప్రభుత్వం ప్రజల అవసరాలను అర్థం చేసుకోలేక పోతున్న దానికి నిదర్శనం అని, -అమెరికా ఒత్తిడికి లోబడి విదేశాంగ విధానం నడిపితే భారత ప్రజలే ధరలు పెరిగి నష్టపోతారు అని గ్యాస్ ధరలు పెంచిన సందర్భంగా ఆదివారం ప్రొద్దుటూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఇర్ఫాన్ బాషా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరను రూ.60 పెంచడం, అలాగే కామర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరను రూ.115 పెంచడం సాధారణ ప్రజలపై మరింత భారాన్ని మోపే చర్య అని ఆయన అన్నారు.మహిళా దినోత్సవం రోజున మహిళలకు సంక్షేమ పథకాలు ప్రకటిస్తారని ప్రజలు ఆశించిన సమయంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన రూ.1500 ఆర్థిక సహాయం వాగ్దానం అమలు చేయకుండా, గ్యాస్ ధరలను పెంచడం దురదృష్టకరం అని విమర్శించారు.గ్యాస్ ధరల పెంపు వల్ల గృహిణులపై మాత్రమే కాకుండా, హోటళ్లు, చిన్న వ్యాపారాలు మరియు ఇతర వాణిజ్య రంగాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. దీనివల్ల మార్కెట్‌లోని ఇతర అవసరమైన వస్తువుల ధరలు కూడా పెరిగే ప్రమాదంఉందని హెచ్చరించారు. గ్యాస్ ధరలు పెరిగినా కూడా సిలిండర్ కోసం ప్రజలు 25 రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. డబ్బులు చెల్లించినా 25 రోజుల ముందు గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇవ్వకపోవడం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం ప్రజలు ఎంత గ్యాస్ వాడాలో కూడా పరోక్షంగా నియంత్రిస్తున్నదా అనే సందేహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రంజాన్, ఉగాది, శ్రీ రామనవమి, ఈస్టర్, గుడ్ ఫ్రైడే వంటి పండుగల సమయంలోగ్యాస్‌కొరతఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ధరల పెంపుతో పాటు గ్యాస్ సరఫరాలో ఆలస్యం కూడా ప్రజలపై ద్వంద్వ భారం మోపుతోందని విమర్శించారు. అంతేకాకుండా, దేశ విదేశాంగ విధానంపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అంతర్జాతీయంగా భారత్ స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కోల్పోతుందనే అనుమానం వ్యక్తం చేశారు. గతంలో మాజీ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్, అటల్ బిహారి వాజపేయి భారతదేశం ఒక సార్వభౌమ దేశం అని ప్రపంచానికి స్పష్టంగా తెలిపారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విదేశీ ప్రభావాలకు లోనవుతున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న ముఖ్య నాయకుల్లో ఒకరైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, అలాగే ఇతర మిత్రపక్ష నాయకులు రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రంపైఒత్తిడితేవాలనిఆయన డిమాండ్ చేశారు. ఇరాన్‌తో ఉన్న సంబంధాలు దెబ్బతినడం, అంతర్జాతీయ పరిస్థితులు మారడం వంటి కారణాల వల్ల ఇంధన సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సాధారణ ప్రజలపై భారం వేయడం సరైన చర్య కాదని అన్నారు. గ్యాస్ ధరల పెంపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల తరఫున, ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ఈ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని తెలిపారు.

# స్త్రీతోనే సృష్టి...మహిళలతోనే సమాజాభివృద్ధి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆదివారం స్థానిక బెంగళూరు రోడ్డు జిఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,విధాత చిత్రం కథానాయకుడు నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,రచయిత ఏ.సురేష్,దర్శకులు మణికంఠ రాజేంద్ర బాబు,విగ్రహ దాత కాలువ కృష్ణమూర్తి నటీనటులు హాజరయ్యారు.ఇందులో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డిని దుశ్శాలువ,పూలమాలతో సన్మానించారు. అదే విదంగా విధాత చిత్రం నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,రచయిత ఏ.సురేష్,దర్శకుడు మణికంఠ రాజేంద్ర బాబు,చిత్రంలోని నటినటుల తోపాటు,వివేకానంద ఆశయం ఫౌండేషన్ అధ్యక్షుడు జి.భాను ప్రకాష్ తదితరులను పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ స్త్రీతోనే సృష్టి ముడిపడి ఉందని,మహిళలతోనే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుం దన్నారు. సీని యర్ సిటిజన్స్ అందరూ పండుగ వాతా వరణంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు.పిల్లలు వారి తల్లి దండ్రులను వృద్ధాప్యంలో ఆదరించాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ మదనపల్లెలో మొదటి మహిళా చైర్ పర్సనుగా ఐదేళ్లు బాధ్యతలు నిర్వర్తించడం సంతృప్తిని ఇచ్చిందన్నారు.సమాజంలో ఇంకా మహిళలను కించపరచుతున్న సంఘటనలు కలచివేస్తు న్నాయని ఈ పరిస్థితులు మారాల న్నారు. మహి ళకు సమాజంలో గుర్తింపు,గౌరవం పెరగాలని ఆకాంక్షించారు. విధాత చిత్ర నిర్మాత డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ పెద్దలందరి సహాయ, సహకారాలతోనే ఈ చిత్రాన్ని పూర్తిచేసి విడుదల చేయడం జరిగిందని పేర్కొ న్నారు.ఈ చిత్రానికి ప్రజల్లో ఆదరణ లభిస్తోం దని,సీనియర్ సిటిజన్స్ విధాత సినిమాకు మరింత ప్రాచుర్యం కల్పించాలని కోరారు. పలువురు సీనియర్ సిటిజన్స్ మాట్లాడుతూ అన్నిరంగాల్లోనూ నేడు మహిళలు ముందున్నా రని,రాజకీయాల్లో నూ రాణిస్తూ క్రియాశీలక పాత్ర పోషిస్తూ ఉండటం సంతోషంగా ఉందన్నారు. పోరాట పటిమతో మరింత ఉన్నత స్థితికి ఎద గాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ కార్యదర్శి కరుణాకర్,సలహాదారులు ప్రొఫెసర్ శ్రీనివాసులు, డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగన్మోహన్,ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ కోశాధికారి తిమ్మయ్య, అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రముఖ నవలా రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి,మరసం ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధర్ ఆచారి, సురభి,హేమలత,విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,నాగభూషణం సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులందరూ తప్పనిసరిగా లేబర్ కార్డ్ తీసుకోవాలి




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ లేబర్ కార్డు తీసుకోవాలని వారికి లభించే చట్టబద్ధమైన హక్కులు సంక్షేమ పథకాలు పొందాలని ఏఐటీయూసి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు వి గంగా సురేష్ , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, లింగన్న తెలిపారు. ఆదివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం దేశ అభివృద్ధికి కీలకమైన రంగమన్నారు .ఈ రంగంలో పనిచేసే కార్మికులు అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా పలు పథకాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ పథకాల ప్రయోజనం పొందడానికి కార్మిక గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 2020- 25 మధ్యలో పునరుద్ధరణ చేసుకొని కార్మికులు ప్రస్తుతం ఒకేసారి రెండుపునరుద్ధరణచేసుకునే అవకాశం ఉందని తెలిపారు .ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు పొందే హక్కు కలుగుతుందని. లేబర్ కార్డు ద్వారా కార్మికుల భద్రత, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా కొంతవరకు భరోసా పొందుతుందన్నారు.విద్యా,వివాహ ,మాతృత్వ,వైద్య ,ప్రమాద సహాయం,మరణ పరిహారం,పింఛన్ పథకం వంటి సౌకర్యాలు పథకాలు లభిస్తాయి అన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏసోబు నాయకులు దయాకర్, నాగేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

### - మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ నేడు సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ సభా భవనం నందు మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన నేడు ఉదయం 11:00కు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. సమావేశం మండల ఎంపీపీ జయచంద్ర రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలంలోని సంబంధిత అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలియజేశారు. అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు సంబంధిత శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికల పూర్తి సమాచారంతో సమావేశానికి కచ్చితంగా హాజరుకావాలని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలంలో వైసిపి ట్రేడ్ యూని యన్ అధ్యక్షులు కుమార్తె కొప్పాల శంకరయ్య కుమార్తె వివాహం శ్రీకాళహస్తి లో నీ వైష్ణవి కళ్యాణ మండపం నందు కొప్పాల తేజశ్వని వెడ్స్ నరేష్‌ల వివాహరిసెప్షన్కు హాజరైకాబోయేనూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన లివైఎస్‌ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు . ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్‌రమేష్, ఎంపీటీసీ లు, జనార్ధన్ రాజు,బండారు మల్లికార్జున,మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి, పాల్గొన్నారు.

# ఆలయ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని హనుమాన్ నగర్ 4 వ వీధిలో శ్రీశ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానం శ్రీగణపతి, దక్షిణామూర్తి, నాగ, ధ్వజ, శిఖర సమేత సీతారామ లక్ష్మణ హనుమత్ ప్రతిష్ఠా కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యేనంద్యాలవరదరాజులరెడ్డిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చెంగా సిద్దయ్య, నాగార్జున, ఇట్టే సునీల్, వెంకట సుబ్బయ్యపాల్గొన్నారు.



# సీత రాముల కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 39వ వార్డు హనుమాన్ నగర్ 4వ వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ దేవస్థానం విగ్రహ ప్రతిష్ట,శ్రీసీతరాములకళ్యాణానికిఆదివారం ముఖ్యఅతిధిగా వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విచ్చేసి ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించి, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ పిట్టా బాలాజికుటుంబసభ్యులు,ప్రొద్దుటూరుపట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, 39వ వార్డు కౌన్సిలర్ చింపిరి అనీల్, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు మార్తల ఓబుళరెడ్డి, రాజుపాలెం సీనియర్ నాయకులు వెలవలి శేఖర్ రెడ్డి, వై.యస్.ఆర్.సి.పికిచెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలు తగ్గాలంటే మద్యం గంజాయి మాదకద్రవ్యాలు నిషేధించాలి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్:** మహిళాదినోత్సవంసందర్భంగా ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వూరు గ్యారేజ్ నుంచి ఆంజనేయ స్వామి గుడి బంగారు అంగళ్ల గవిని సర్కిల్ మీదుగా ముస్లిం కమిటీ హాల్ వరకు సిఐటియు ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించారు అనంతరం అక్కడే సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కొర్రపాటి సత్యనారాయణ సిఐటియు పట్టణ కార్యదర్శి బి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు దేశమంతా మహిళా దినోత్సవం ఒక పండుగలాగా జరుపుకుం టున్నారు కానీ స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినప్పటికీ మహిళలకు స్వేచ్ఛ లేదు ఎక్కడ చూసినా దాడులు జరుగుతున్నాయి కొందరికి మాత్రమే శిక్షలు పడుతున్నాయి కొందరు తప్పించు కొని తిరుగుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో గండికోట వైష్ణవి కేసు నిందితులను పట్టుకోవడం లో పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే చెప్పవచ్చు మహిళల పట్ల ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో ఇదే ఉదాహరణ మహిళలను లక్షాధికా రులు చేస్తామని చెప్పుతున్న ప్రభుత్వాలు మాటలకే పరిమితమైనాయి ఈరోజు ఎక్కడ చూసినా మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మహిళలు పని ప్రదేశంలో మహిళా ఉద్యోగుల పట్లపై ఉద్యోగులు వేధింపులు విపరీతంగా జరుగుతున్నాయి పత్రికల్లో కూడా చూస్తున్నాము అభంశుభంతెలియని చిన్నారులను కొందరు కామాం ధులు చిదిమేస్తున్నారు వీటన్నిటికీ కారణము మత్తు పదార్థాలు గంజాయి మద్యం గుట్కా ఇదే కారణం అవుతూ ఉన్నాయని అన్నారు. వీటిని ప్రభుత్వాలు నిషేధిం చిన రోజు ఇటువంటి అరాచకాలు తగ్గుతాయని అన్నారు. లేకపోతేమద్యం గంజాయిపైమహిళలే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలోమహిళాసంఘం ఐద్వా ప్రొద్దుటూరు పట్టణ ప్రధాన కార్యదర్శి జి ప్రేమ, అధ్యక్షులు వై విజయ కుమారి, సిఐటియు నాయకులు పి రాఘవేంద్ర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైవియు అధికారుల అసమర్థతతోనే ప్రైవేట్ కల్యాణ మండపంలో కాన్వకేషన్



**కడప ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** ఆర్ఎస్ఎఫ్, టీఎన్ఎస్ఎఫ్కడప, ఆదివారం: ఉన్నత విద్యకు నిలయమైన వైవియులో చదువుకున్న విద్యార్థులకు యూనివర్సిటీ ప్రాంగణంలోనే డిగ్రీ పట్టాలు అందజేయకుండా ప్రైవేట్ కల్యాణ మండపంలో కాన్వకేషన్ నిర్వహించేందుకు సిద్ధమవడం వైవియు అధికారుల అసమర్థతకు నిదర్శనమని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ వైవియు అధ్యక్షులు భరత్ సింహ తీవ్రంగా విమర్శించారు.ఆదివారం యోగి వేమన విశ్వవిద్యాలయంలోని ఎపిజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ యూనివర్సిటీలో చదువుకున్నా అదే యూనివర్సిటీలో కాన్వకేషన్ నిర్వహించి విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందజేయడం సాధారణమని తెలిపారు. అయితే వైవియు అధికారులు ఆ సంప్రదాయాన్ని విస్మరించి ప్రైవేట్ డిఎస్ఆర్ కల్యాణ మండపంలో కాన్వకేషన్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమానికి గవర్నర్ హాజరవుతున్నట్లు అధికారులు చెబుతున్నారని, మొదటిసారి ఛాన్సలర్ హోదాలో గవర్నర్ను వైవియుకు ఆహ్వానించి యూనివర్సిటీ ప్రాంగణంలోనే కాన్వకేషన్ నిర్వహించాల్సిందని అన్నారు. కానీ దానికి భిన్నంగా బయట నిర్వహించడంవైవియుకుఅవమానకరమని పేర్కొన్నారు.ఈ కాన్వకేషన్కు వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, వారు గవర్నర్ను యూనివర్సిటీ ప్రాంగణంలోనే కలుసుకోవడం మరింత గౌరవంగా ఉంటుందని తెలిపారు. గతంలో జరిగిన కాన్వకేషన్లు కూడా యూనివర్సిటీలోనే నిర్వహించారని గుర్తు చేశారు. అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ వైవియులో కాన్వకేషన్ నిర్వహించకుండా బయట ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు.వైవియులోనే కాన్వకేషన్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే రేపటి నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## కొమ్మా సాంబశివారెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ

– నిస్వార్థ ప్రజాసేవకుడు సాంబశివారెడ్డి – వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి



**పులివెందుల మేజర్న్యూస్ :** స్నేహశీలి, పరోపకారి, పేదలపక్షపాతిగా, సేవాతత్పరుడిగా, ప్రజానాయకుడిగా లింగాల మండలంలో, పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాంతంలోనూ విశేషమైన సేవలశీదించి, అందరి మన్ననలు చూరగొన్న కొమ్మా సాంబశివారెడ్డి చిరస్మరణీయుడని, ఆయన స్మారకార్థం వారి కుమారుడు కొమ్మా చిన్నపరెడ్డి దివ్యాంగులకు చేయూతనందించడం అభినందనీయమని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికి రెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ కొమ్మా సాంబశివరెడ్డి ఐదవ వర్ధంతిని పురస్కరించుకొని వారికుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమంలో కొమ్మా కుటుంబసభ్యులు సాంబశివరెడ్డి చిత్రపటానికిపూలమాలవేసి ఘననివాళులర్పించి, ఆయన ఆత్మకుశాంతిచేకూరాలనిరెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం 30 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కొమ్మా చిన్నపరెడ్డి, వారి కుమారుల సేవాస్ఫూర్తిని పలువురు ప్రశంసిం చారు. ఈకార్యక్రమంలో కొమ్మా చిన్నపరెడ్డి కుమా రులు సాయిభూషణ్ రెడ్డి, కోడలు హరిప్రియ, సాయి ప్రతాప్ రెడ్డి, మార్తల ఈశ్వరరెడ్డి, వికలాం గుల సంఘం అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ లేకుండా పోయింది




**ప్రొద్దుటూరు టౌన్ మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ప్రొద్దుటూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ, పేర్కొన్నారు. స్థానిక పాత బస్టాండు దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు రక్షణ లేకుండా పోతుంది, ఆంధ్రప్రదేశ్లో ఒక మహిళ హోం మినిస్టర్ అనిత ఉండి కూడా మహిళల మీద అనుక్షణం దాడులు జరుగుతూనే ఉన్నాయి, గండికోట సమీపంలో వైష్ణవి ని కిరాతకంగా చంపిన నిందితులను ఇప్పటివరకు కూడా పట్టుకోలేకపోయిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం విఫలమైంది, సుగాలి ప్రీతి కేసు కూడా చట్టాలు కనుగుణంగా న్యాయం జరగలేదు , వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గతంలో దిశా చట్టం అనేది చాలా బాగా పనిచేస్తు ఉండేది, ఆడవాళ్ళ మీద దాడులుజరగాలంటే భయంతో ఒనికి పోయేవారు, గతంలో పవన్ కళ్యాణ్ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు మిస్ అయ్యారని ప్రతి మీటింగ్ లో కూడా అబద్ధాల మాటలతో ప్రచారం చేసి వైఎస్ఆర్సిపి పార్టీ మీద బురద జల్లడం అబద్దాలు విపరీతంగా చెప్పినాడు, మరి ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆయన డిప్యూటీ సీఎం గా ఉన్నారు కదా ఎంతమంది మహిళలు మిస్ అయ్యారు తీసుకొని వచ్చారా? ఏ ఒక్క మాటైనా ఆయన చెప్పిన దాంట్లో నిజం ఉన్నదా ప్రజలకు గమనించాలి, మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చారు ప్రతి మహిళకు 1500 డబ్బులు ఇస్తామని చెప్పారు, నిరుద్యోగ యువతీ యువకులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినారు, ఎస్సీ ఎస్టీ బీసీలకు 45 ఏళ్ల నుంచి 50 ఏళ్ల లోపలనే మహిళలకు పెన్షన్ ఇస్తామని చెప్పారు, మహిళలకు ఎన్ని అబదాలు కావాలంటే అన్ని అబద్ధాలు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపి ప్రభుత్వం వారు చెప్పారని దుయ్యబట్టారు. ఈ కూటమి ప్రభుత్వం మహిళల పట్ల ఘోరంగా విఫలమయింది,కేంద్రరాష్ట్రప్రభుత్వాలలో ప్రతి ఏడు సెకండ్లకు ఒక మహిళ మీద అనేక దాడులు రేపులు జరుతున్న నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఒక చేతగాని దద్దమ్మ ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం, మన రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేకమైనటువంటి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి మహిళల పట్ల ఎలాంటి దాడులు సాంఘిక చర్యలు జరగకుండా ప్రత్యేకమైనటువంటి చట్టాలు ఆంధ్రప్రదేశ్లో తయారు చేయాలని మహిళలకు న్యాయం చేయాలని కోరారు. ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాలాంటి మహిళలనుతనఅక్క చెల్లెలుగా భావించి మహిళలను ఎంతో ముందుకు ప్రోత్సహించి మహిళల పట్ల ఎంతో ప్రేమ అభిమానాలు చూపించినటువంటి మా నాయకుడు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నానని తెలిపారు.

## కన్నుల పండుగగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి కల్యాణోత్సవం

– ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక సాయినగర్ లో వెలసిన శ్రీదుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకుడు ఎం.రవికుమార్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం విగ్రహా ప్రతిష్ట మహోత్సవాల్లో చివరిరోజుసందర్భంగా అర్చకులుసుబ్బరామశర్మ,శంకరమంచి సాయిప్రసాద్ నేతృత్వంలో ప్రతిష్ట హోమం విగ్రహా ప్రతిష్ట తదితర మంగళ హారతి విశేష పూజలునిర్వహించారు. అలాగే మూడురోజుల పాటు కొనసాగిన శ్రీదుర్గాదేవి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశామని, భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నదానం నిర్వహించామని ఆలయ వ్యవస్థాపకుడు వివరించారు. పెద్దసంఖ్యలోభక్తులుపాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులయ్యారు.

## ఆడబిడ్డ నిధి అమలు చేయాలి

– కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆడబిడ్డ నిధి పథకాలను అమలు చేయాలని, బంగారు తల్లి, అమ్మహస్తం పథకాలను కూడా పునరుద్ధరించాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ తొలి నుంచి మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందన్నారు.మహిళలరాజకీయ, సాంఘిక, ఆర్థిక సాధికారతకు డ్వాక్రా పథకాన్ని అమల్లోకి తెచ్చి, పావలావడ్డీ, వడ్డీ లేని రుణాలు అందించిందన్నారు. విద్యా ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిందన్నారు. బంగారుతల్లి, అమ్మహస్తం వంటి పథకాలను శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే అంగన్వాడీ, ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీరి డిమాండ్లు సహేతుకమే అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.

### మదనపల్లి డిఎస్పీగా పని చేసిన మహేంద్ర వివాహానికి హాజరైన బి.కొత్తకోట కూటమి నాయకులు వెంకటేశ్వర్లు (చెక్కిలాల బాబు),కార్తీక్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లిలో డీఎస్పీగా పని చేసిన మహేంద్ర వివాహ కార్యక్రమం ఆదివారం ధర్మవరంలో వైభవంగా జరిగింది. ఈ వివాహకార్యక్రమానికిబి.కొత్తకోటకూటమినాయకులు వెంకటేశ్వర్లు (చికిలాల బాబు)కార్తీక్ అతనితమ్ముడుహాజరయ్యారు.వీరినిడిఎస్పీ మహేంద్ర ప్రత్యేకంగా పలకరించారు. నూతన వధూవరులను ఈ సందర్భంగా వీరు దీవించి వధూవరులు చిత్రపటాన్ని బహుకరించారు. మదనపల్లి డీఎస్పీగా చక్కగా విధులునిర్వహించి శాంతిభద్రతలను పరిరక్షించారని వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఐద్వా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నూతన కమిటీ ఎన్నిక




**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ఐద్వా సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షురాలు గౌసియా బేగం అధ్యక్షతన పోరుమామిళ్లలోని పెన్షనర్స్ క్లబ్ లో ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిధులుగా ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షులు ఐఎన్ సుబ్బమ్మ, గౌరవ అధ్యక్షులు భైరవ ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఐఎన్ సుబ్బమ్మ, ఉపాధ్యక్షులు షేక్ గౌసియా బేగం, పెన్షనర్స్ అధ్యక్షులు గురుమూర్తి సంయుక్తంగా మాట్లాడుతూ చికాగోనగరంలో130సంవత్సరాలు క్రితం మహిళా సంఘం ఎక్కడ పుట్టిందని అక్కడి నుంచి అంచలు అంచలుగా ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. మహిళలు వివక్షత కూడిన సమయాలలో చికాగోనగరంలో ఒక పెద్ద ఎత్తున మహిళలు ఉద్యమ పోరాట స్వీకారం చుట్టడంతో స్త్రీలకు విముక్తి కలగడం జరిగిందని వారన్నారు. స్త్రీ జాతికి మానవరూపం చాలా గొప్పదని, ఈ మానవ జాతిలో స్త్రీ గొప్పతనము ఏమిటంటే స్త్రీ లేనిదే ప్రపంచం లేదని వారు అన్నారు. ప్రస్తుతం స్త్రీని తక్కువ చేసి అవమానం చేయడం జరుగుతుందని వారన్నారు. ఈరోజు స్త్రీ అర్ధరాత్రి నడవాలనిఅంటే చాలా కష్టంగా ఉందన్నారు. ఇప్పటికే రోడ్లమీద ఎంతోమంది డ్రగ్స్, మద్యానికి అలవాటు పడి రోడ్లమీద తిరుగుతూ స్త్రీలకు భయాందోళన కలిగిస్తున్నారని వారన్నారు. స్త్రీలను మహారాణులు చేస్తామని ప్రభుత్వాలు అంటున్నాయని,కానీ స్త్రీలను ఎప్పటికీ వంట గదులకు పరిమితం చేయకూడదన్నారు. ఇప్పటికే ఎంతో మంది స్త్రీలను అత్యాచారాలు, మానభం గాలు దారిదోపిడి లు చేయడం జరుగుతుందని స్త్రీని గౌరవించినప్పుడే ప్రపంచం బాగుపడుతుంది అన్నారు. భారతదేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్త్రీలను చాలా చులకన భాగంగా చూస్తున్నారని అర్థరాత్రి స్త్రీ నడవాలంటే అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్త్రీలకు 33% రిజర్వేషన్ ఇస్తున్నామని అంటారు కానీ 33% లో స్త్రీలు లేరని పేర్కొన్నారు. స్త్రీ మనము గమనిస్తే అమ్మలాగా అక్క లాగా చెల్లి లాగా అవ్వలాగా ఎన్నో రూపాలుగా ఉన్నటువంటి మాతృమూర్తి స్త్రీ అని వారన్నారు. అలాంటి స్త్రీని మనము అందరం గౌరవించి వారి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్లలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏర్పడింది.ప్రధాన కార్యదర్శిగా షేక్ గౌసియా బేగం, అధ్యక్షులుగా ప్రమీల కోశాధికారిగా వాసవి సహాయ కార్యదర్శులు ఉపాధ్యక్షులుగా దస్తగిరిమ్మ రామత్ బి, మేరీ లుర్తి మేరీ ఓబులమ్మ వెంకట సుబ్బమ్మ మున్ని దీనమ్మ భాగ్యమ్మ రసూల్ మహబూబ్ చాంద్ తదితరులు,నాయకులు మేకల వీరయ్యరవిరాజురత్నం ఆలీబాషా బడేపీరారఫాయిలు వెంకటరమణ దుర్గయ్య పాల్గొన్నారు.

# పూలంగి సేవలో శ్రీవారు రంగనాయకులస్వామి అలంకారంలో దర్శనం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం చివరి రోజు స్వామివారురంగనాయకుల అలంకారం లో పూలంగి సేవ అలంకారంలో స్త్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు స్థానిక దాతలు మెటా వెంకట రమణయ్య కుటుంబం వారు ఈ కార్యక్రమాన్ని జరిపించారు వైకుంఠములో శ్రీమన్నారాయణ మూర్తి ఏ విధంగా కొలువుతీరి ఉంటాడో అదే విధంగా రంగనాయకుల స్వామి అలంకారంలో శ్రీవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మహాభాగ్యం పొందారు తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న తృప్తి ఇక్కడ స్వామిని దర్శించుకున్న తర్వాత మాకు కలిగిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు జిల్లా నలుమూలల నుంచి వందలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు మొక్కలు తీర్చుకున్నారు ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అందరికీ శ్రీవారి దర్శనం కలిగేలా ఏర్పాటు చేశారు దర్శనం అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చాటకొండ సత్య సంజీవ కుమార్ ఆలయ ధర్మకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముదివేడు జాతర సందర్భంగా తీవ్రవిషాదం

– విద్యుత్ ఘాతంతో ఇద్దరు మృతి,చిన్నారికి గాయాలు – రెడ్డివారిపల్లెలో అలముకున్న విషాదఛాయలు




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,ముదివేడు జాతర సందర్భంగా రెడ్డివారిపల్లెలో విషాదం నెలకొంది. జాతరకు వచ్చిన ఇద్దరు వ్యక్తులు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందగా ఓ చిన్నారి తీవ్ర గాయాలపాలై,ఆసుపత్రిలో చేరింది.ఈ సంఘటన ఆదివారం కురబలకోట మండలంలో జరిగింది.ముదివేడు పోలీసులు తెలిపిన వివరాలు. ముదివేడు గంగమ్మ జాతర ఆదివారం,సోమవారం నిర్వహించారు.కాగా పుంగనూరు మండలం చదళ్ల పంచాయతీ,గొల్లపల్లికి చెందిన పద్మావతి,శంకర్ రెడ్డి దంపతుల తన చిన్న కుమార్తె సునీత ముదివేడు పంచాయతీ,రెడ్డివారిపల్లెలో ఉంటుంది. జాతర కావడంతో తల్లిదండ్రులను,బంధువులను ఇంటికి పిలవడంతో పద్మావతి,శంకర్ రెడ్డి దంపతులు వెళ్లారు.ఇదేక్రమంలో సునీత అక్క అనిత, శివకుమార్ దంపతులు బెంగళూరులో నివాసం ఉంటున్నారు.వారు కూడా తమ ఇద్దరు కుమార్తెలు మధుప్రియ,లిఖితారెడ్డిలతో పాటు పక్కింటికి చెందిన వెంకటేష్‌తో జాతరకు వచ్చారు.ఇదిలా ఉండగా ఇంటిలోని సునిత ఇంటిలోని ఉయ్యాలలో అనిత కుమార్తెలు మధుప్రియ,లిఖిరెడ్డిలు ఊగుతుండగా ఒక్కసారిగా కరెంటు షాక్ కొట్టడంతో పిల్లలిద్దరూ గిలగిలా కొట్టుకుంటుండగా గమనించినఅమ్మమ్మపద్మావతివెంటనే వారిని ఉయ్యాలలో నుంచి నెట్టేసే క్రమంలో ఉయ్యాలను పట్టుకుంది. పిల్లలు కింద పడిపోగా,ఉయ్యాలకు వచ్చిన కరెంట్ సరఫరా ఉండడంతో ఆమె అతుక్కుపోయింది.బెంగుళూరు నుంచి వచ్చిన వెంకటేష్ ఇది గమనించి పద్మావతిని తప్పించే క్రమంలో ఉయ్యాలనుపట్టుకున్నాడు.దీంతోఇద్దరు మృత్యువాతపడ్డారు.తీవ్రంగాగాయపడినచిన్నారి మధుప్రియనుమదనపల్లిప్రభుత్వాసుపత్రికి తరలించి ,ప్రథమ చికిత్స అనంతరం ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేశారు.జాతరకు వచ్చిన బంధువులు కరెంట్ షాక్ కు గురై మృత్యువాత పడటంతో రెడ్డివారిపల్లెలో విషాదఛాయలు అలుము కున్నాయి.ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థి విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ఇష్టపడి చదవండి

**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఒత్తిడికి లోను కాకుండా ఇష్టపడి చదివితే అద్భుతమైన ఆశించిన ఫలితాలు పొందవచ్చని పీపుల్ ఫర్ సోషల్ సైన్సెస్ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు గఫార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎస్.కె మెమోరియల్ హై స్కూల్ 10 తరగతులు విద్యార్థులు వీడ్కోలు సమావేశంలో పాల్గొని ప్రసంగించిన గఫార్ మాట్లాడుతూ జీవితంలో జన్మనిచ్చిన తల్లిని జీవితాన్నిచ్చిన తండ్రిని జ్ఞానాన్ని ప్రసాదించిన గురుదేవులను మరువక వారి ఆశీస్సులతోఅభ్యసనాన్నికొనసాగిస్తేజీవితంలోఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని తెలిపారు .అట్లే సమాజంలో విద్యార్థుల చదువులకు అవరోధంగా నిలిచిన సెల్ఫోన్ ,టీవీ సినిమా ,చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని, వీటికి దూరంగా ఉన్నప్పుడే చదువుకు దగ్గరై అనుకున్న విజయాలు సాధించగలరని తెలిపారు. ఒత్తిడికి లోను కాకుండా అనునిత్యం సంతోషంగా ఉంటూ ప్రశాంతతతో చదవడం అలవర్చుకుంటు సబ్జెక్టు విషయమై బృంద చర్చలు చేసుకుంటూ అధ్యయనము కొనసాగించాలని ,లక్ష్యాన్ని నిర్దేశించుకుని చక్కగా చదివి కన్న తల్లిదండ్రుల ఆకాంక్షల్ని నెరవేర్చాలని పాఠశాల పేరును సమున్నత స్థానంలో నీలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. కె విద్యా సంస్థ సిఏఓ షేక్ హెచ్. ఎం.ఖాద్రి, హెడ్మాస్టర్ బాషు, సీనియర్ అధ్యాపకులు మురళిమోహన్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# అపస్ ఆధ్వర్యంలోఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

– హాజరైన మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ జి.రాధిక



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం మదనపల్లిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆపస్ రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ రెడ్డి రాజేశ్వరి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ జి.రాధిక (న్యూరో సైకియాట్రిస్ట్) హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిరంగాల్లో మహిళలు ముందుకు వెళ్తున్నారని,ఈ ఆధునిక కాలంలో ప్రతి మహిళ వంటింటికి పరిమితం కాకుండా పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ముందున్నారని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో కూడా విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.మరొక ముఖ్య అతిథి డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల కృషి వెలకట్టలేనిదని,వారి కుటుంబం కోసం శ్రమించడంతోపాటు వారి ఆరోగ్య గురించి కూడా శ్రద్ధ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయులు సగభాగం ఉన్నారని,వారు విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారి సేవలు వెలకట్టలేనివని,మహిళా అంటే వ్యక్తి కాదని ఒక శక్తిని అనే గమని తీర్చడంలో వీరి పాత్ర గణనీయమని కొనియాడారు.అనంతరం మదనపల్లి రెవిన్యూ డివిజన్లోని 11 మండలాల నుండి విద్యారంగంలో విశేష కృషి మరియు ఆధునిక పద్ధతుల ద్వారా విద్యా బోధన చేస్తున్న 70 మంది మహిళా ఉపాధ్యాయులని ఘనంగా సన్మానించడం జరిగింది.ధాత్రి ఫౌండేషన్ చైర్మన్ స్వాతి చక్రపాణి చేస్తున్న సేవలను కొనియాడి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆపస్ నాయకులు సిద్ధారెడ్డి,భాగ్యలక్ష్మి, హేమలత, వెంకట రమణ, భాస్కర్, అనూష,హరినాథ్,పి.ఎల్.ఎన్ శాస్త్రి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లయోలా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జెంట్నియు ప్రిన్సిపల్ శేష మహేశ్వరమ్మ



**పులివెందుల మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఫాదర్ జ్యోతి రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన అధ్యక్షతన జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పట్టణంలోని జేఎన్టీయూ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ హాజరయ్యారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా రాణిస్తున్నారని గతం లో పోలిస్తేప్రస్తుతసమాజంలో ఆడపిల్లల యొక్క విద్యాభ్యాసం చాలాశాతం పెరిగిందని దేశానికి గర్వకారణమైన సివిల్స్ ఆర్మీ ఇస్రో వంటి పెద్ద పెద్ద అత్యున్నతమైన స్థానాలలో మహిళలుకూడాఉన్నారనిమనం కూడా వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అన్ని రంగాలలో స్థానాలు కలిగిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవడం మన బాధ్యతని వారి పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్ కళ్యాణి రెడ్డి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ హిమజ, ఇతర మహిళ సిబ్బంది , విద్యార్థినీలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు



# నైతిక విలువలు - నిజాయితీ, ధర్మం నిత్యం పెంపొందించుకోవాలి

## ధర్మనిధి ట్రస్ట్ సభ్యులు



చిట్వేల్, మేజర్ న్యూస్ : విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే నైతిక విలువలు, నిజాయితీ మరియు ధర్మాన్ని ఎల్లప్పుడూ పాటించాలని ఉపాధ్యాయులు పసుపుల రాజశేఖర్ సూచించారు. తిరుపతి జిల్లా చిట్వేల్ శివాలయంలో ఆదివారం ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈ విషయాలు వెల్లడించారు.ఁఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్యం మరియు ధర్మానికి ప్రతీకగా నిలిచిన రాజు హరిశ్చంద్రుడి కథను విద్యార్థులకు వివరించారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజు హరిశ్చంద్రుడు తన మాటను తప్పకుండా, ధర్మాన్ని విడువకుండా నిలబడ్డాడని తెలిపారు. తన రాజ్యాన్ని, సంపదను, కుటుంబాన్ని కూడా కోల్పోయినా సత్యాన్ని వదల్లేదని చెప్పారు. చివరకు అతని నిజాయితీ మరియు ధర్మం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని వివరించారు.విద్యార్థులు కూడా హరిశ్చంద్రుడిలా నిజాయితీగా, ధర్మబద్ధంగా జీవించాలనే సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటి లక్షణాలు ప్రతి విద్యార్థి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మనిధి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సాయిరాం, వెంకట శివ, సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతతోనే సమానత్వం శాంతి సాధ్యం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళల సాధికారతతోనే సమానత్వం శాంతి సాధ్యమని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇంచార్జ్ ఆయూబ్ ఖాన్ తెలిపారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనదని, కుటుంబం, విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ, రాజకీయాలు వంటి అనేక రంగాలలో మహిళలు కీలకమైన సేవలను అందిస్తూ సమాజ పురోగతికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని వివరించారు. మహిళల సాధికారత లేకుండా సమానత్వం మరియు శాంతి సాధ్యం కాదని, అందుకే మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం, భద్రత కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలపై జరుగుతున్న వివక్ష, హింస మరియు అన్యాయాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వాలు, సంస్థలు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇస్లాం ధర్మం మహిళలకు గొప్ప గౌరవాన్ని ఇచ్చిందన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కులు, గౌరవం మరియు సమానత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సల్మా భాను, అడ్వకేట్ షహీన్, హసీనా, ఆయేషా, షబానాని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష, కార్యదర్శి రఫీ, సభ్యులు ముక్తియార్, షఫీ, శాంతినికేతన్ షఫీ, ఫరాన్, పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలు పెంచి మహిళా దినోత్సవాలా..!

- కూటమి నేతలకు సిగ్గుచేటు కదా..
- గ్యాస్ ధరలు పెంపుతో సామాన్య ప్రజలు ఉక్కిరిబిక్కిరి ..
- 11 నెలలలో రెండుసార్లు గ్యాస్ ధరలు పెంచడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దుర్మార్గం..




బద్వేల్ మేజర్ న్యూస్ : వంటింటి గ్యాస్ ధరలు పెంచి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని కూటమి నేతలకు సిగ్గుచేటు కదాఅని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇరాన్ అమెరికా యుద్ధం పేరుతో గృహ వినియోగ సిలిండర్ పై 60,రు వాణిజ్య సిలిండర్ పై 115 రు చమురు సంస్థలు పెంచడం దుర్మార్గమని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు ఆదివారం నెల్లూరు రోడ్డులోని వైఎస్ఆర్ సర్కిల్ దగ్గర పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడుల ప్రభావం ఊహించినట్లుగానే భారత్ పై ప్రభావం పడి మొదటిగా వంటింటి గ్యాస్ పై ప్రభావం చూపుతుందని అన్నారు అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో చమురు మార్కెటింగ్ సంస్థలు ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల ధరలను భారీగా పెంచేసాయి 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పిజి గ్యాస్ సిలిండర్లా ధరలను 60,రు వాణిజ్య గ్యాస్ సిలిండర్లా ధరను115 రు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి విజయవాడలో వంటగ్యాస్ సిలిండర్ల ధర 937 రూపాయలకు చేరింది దేశ రాజధాని ఢిల్లీలో 913 రూపాయలు ముంబైలో 912.50 పైసలు కోల్కతాలో 930 చెన్నైలో 928.50 పైసలు చేరింది పెరిగిన ధరలు శు క్రవారం అర్ధరాత్రి నుంచి అమలులేకి తేవడం సిగ్గుచేటు అన్నారు నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 11 నెలలలో రెండుసార్లు గ్యాస్ ధరలు పెంచడంతో సామాన్య మధ్యతరగతి ప్రజల పై 630 కోట్లకు పైగా భారం పడుతూ అటు నిత్యవసరాలు ఇటు గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు అని వారన్నారు కొత్తగా పెరిగిన గ్యాస్ రేటు ధరలను శుక్రవారం అర్ధరాత్రి నుంచే అమలులోకి వచ్చాయని కంపెనీలు శనివారం ప్రకటించాయి ఒకవైపు నిత్యవసరాల ధరలు చాప కింద నీరు లాగా పెరుగుతుండగా దానికి తోడుగా ఇప్పుడు ఎల్పిజి సిలిండర్ రేటు బగ్గుమంటున్నాయి ఇప్పటికీ రాష్ట్రంలో సామాన్యుల జీవనం అతలాకుతలం అయింది పనులు దొరకగా చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో మార్కెట్లో కొనుగోలు శక్తి భారీగా పతనమైంది సామాన్యులను ధరల భారం నుంచి ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిని గాలికి వదిలేసింది కనీసం చౌక దుకాణంలో సబ్సిడీపై ఇచ్చే కందిపప్పు కూడా రద్దు చేసింది ఇలాంటి దుర్భర పరిస్థితిలో నిత్యవసరాలలో అతి ముఖ్యమైన వంట గ్యాస్ రేటు పెంపు సామాన్యులకు గుదిబండగా మారిందని అన్నారు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటిన్నరకు పైగా యాక్టివ్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని సగటున ఒక కుటుంబం ఏడాదికి సరిపడిన ఏడు సిలిండర్లను వినియోగిస్తుందని ఈ నేపథ్యంలో పెరిగిన ధరలతో ఏపీలో వివిధ ప్రాంతాలలో గృహ వినియోగ గ్యాస్ ధరల 930 నుంచి 979కి పెరిగిందని అలాగే వాణిజ్య సిలిండర్ ధర 2.066 కు ఎగబడిందని గతంలో వచ్చిందే. ఖర్చుతో పోలిస్తే రేట్లతో ప్రజలపై ఏకంగా 630 కోట్లు పైగా భారం పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇక గడిచిన 11 నెలలలో వంటగ్యాస్ ధర రెండుసార్లు పెంచి గత ఏడాది ఏప్రిల్ చివరిసారిగా 50 రూపాయలు ఇప్పుడు మరో 60 రూపాయల భారం ప్రజలపై వేసి ఉజ్వల పథకం ధరలు మాత్రం పెంపలేదని ఆయిల్ కంపెనీలు ప్రకటిస్తున్నాయి మరోవైపు సిలిండర్ ధరలు భారీగా పెరగడంతో హోటల్లో రెస్టారెంట్లు ఆహార పదార్థాల తయారీ సంస్థలపై ప్రభావం పడడంతో ఆహార పదార్థాల రేట్లు విరిగిపోతున్నాయని ఆయిల్ కంపెనీల రేట్లు పెంచినప్పటికీ స్థానికంగా ప్రభుత్వం ప్రజలకు ఉపశమనం ఇచ్చే మార్గాన్ని అన్వేషించాలని వారన్నారు అలాగే గ్యాస్ ధరలు పెంచి నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిగ్గుచేటు అని వారన్నారు తక్షణమే 11 నెలలలో రెండుసార్లు పెంచిన 110 గ్యాస్ ధరను తగ్గించకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని జనాగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య, బి అనిల్ కుమార్ ఏరియా కార్యవర్గ సభ్యులు కే బాబు, ఏం విజయ రావు, గంట మహబూబ్బాషా, చంద్రపాల్, నారాయణ, శివరాం, పట్టణ నాయకులు, మహబూబ్ బాషా, సలీం, గుర్రప్ప, రమణ, పోలయ్య, శేఖర్, దైవాదినం, సంసన్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రముఖ న్యాయవాది నిర్మలా దేవి సూచించారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఏబిఎం హైస్కూల్ కాంపౌండ్ లోని బి సి బాలికల వసతి గృహంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ప్రముఖ న్యాయవాది నిర్మలా దేవి పాల్గొని మాట్లాడుతూ స్త్రీలకు న్యాయ పరంగా అందే హక్కులు మరియు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాలలో మగవారికి తీసిపోకుండా ముందు ఉండాలన్నారు. అలాగే మహిళలు ముఖ్యంగా వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. మహిళా గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభరాణి మాట్లాడుతూ మహిళల పట్ల చిన్నచూపు చూడక సమాజంలో ఆడ మగ సమానం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు అన్నారు. అలాగే సిర్డ్ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిసిపిఎన్డీటి యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. పుట్టే బిడ్డ ఆడ మగ అని అడగడం చెప్పడం చట్టరీత్యా నేరం అన్నారు. అనంతరం అతిధులకు సిర్డ్స్ ద్వారా శాలువాలతో సన్మానించారు. అనంతరం పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబిసిడబ్ల్యూఓ కృష్ణయ్య, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సత్యవతి, సొసైటీ కార్యదర్శి ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగా భవాని , వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు స్ప్రేయర్లు పంపిణీ..

ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలంలోని గుడిపల్లి గ్రామంలో రైతులకు వాళగ్రో బయో సెన్సెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సి ఎఫ్ ఓ రామకృష్ణ , గూడుపల్లి సర్పంచ్ రెడ్డప్ప ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా స్ప్రేయర్లు గ్రామ సమీపంలోని శివాలయ ఆవరణంలో సుమారు 50 మందికి పైగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎఫ్ఓ మాట్లాడుతూ వాళగ్రో బయో సెన్సెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గ్రామాలలో ఉత్తమ రైతులను గుర్తించి ప్రత్యేక కార్యక్రమం చేపట్టి రైతులకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వాళగ్రో బయో సెన్సెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అందించే మందుల ద్వారా పండగ పోషక ఉత్పత్తులతో అభివృద్ధి చేసి రైతులు అందిస్తున్న ప్రముఖ సమస్తగా



గుర్తింపు పొందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, సమస్త ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిళలు అన్నిరంగాల్లో అద్వితీయమైన ప్రగతి సాధించాలి

### – హెరిటేజ్ ఏరియా మేనేజర్ లక్ష్మీరెడ్డి ఆకాంక్ష

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మదనపల్లి మండల కేంద్రంలోని హెరిటేజ్ పాల శీతలీకరణ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెరిటేజ్ ఏరియా మేనేజర్ లక్ష్మీరెడ్డి హాజరయ్యారు. మహిళా దినోత్సవ విశిష్టత,ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో అసమానతలు లేకుండా మహిళలు అన్నిరంగాల్లో ముందు ఉండాలని,తమ కుటుంబ పోషణ పాడి ద్వారా అభివృద్ధి పథంలో నడుస్తున్నారని,మహిళలు లేనిదే మనుగడ ఉండదని,మహిళ ఆనందం గా ఉన్నపుడే సమాజం వృద్ధి చెంది దేశం ముందుకు సాగుతుందని వివరించారు. మహిళల అభ్యున్నతి,ఆర్థిక స్వాలంబనకు హెరిటేజ్ సంస్థ ప్రత్యేక కృషి చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులను,పాల సేకరణ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. మమ్మల్ని గుర్తించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మహిళలు హెరిటేజ్ డైరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ మహిళా పాడి రైతులు మరియు మహిళా పాల సేకరణ ప్రతినిధులు మరియు హెరిటేజ్ ప్లాంట్ మేనేజర్ గంగాధర్,సూపెర్వైజర్లు వినోద్ కుమార్,అనిల్ కుమార్,శశి, వినోద్,శివాజీ , మహిళా పాడి రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫోర్డు సంస్థకు మహిళా సభ్యులకు రాష్ట్రస్థాయి ప్రతిభ అవార్డులు..

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జె. లలితమ్మ ఆధ్వర్యంలో గత 15 ఏళ్లుగా క్రై సంస్థ సారథ్యంలో బాలికలు, మహిళల సాధికారితపై చేసిన కృషికి పోర్డు సంస్థ సభ్యులు కె. రెడ్డమ్మ,జి. అనితలకు క్రై సౌత్ రీజినల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్ రాష్ట్రస్థాయి ప్రతిభ అవార్డులు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం హైదరాబాద్ బేగంపేట టూరిజం ప్లాజాలో స్టెమ్ ఫర్ ఎవరీ గర్ల్ కార్యక్రమంలో జాన్ రాబర్ట్ మాట్లాడుతూ(సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాల్లో విద్యావృత్తులు కొనసాగిస్తున్న బాలికల ఆశయాలను విశదీకరించారు. తెలుగు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాల లో అణగారిన వర్గాల సమాజాల నుండి వచ్చిన బాలికలు తమ సామాజిక, ఆర్థిక,సాంప్రదాయ అడ్డంకులను అధిగమించి స్టెమ్ రంగాల్లో విద్యావృత్తులను సాధించుకునేందుకు చేసిన ప్రయాణాలను, ఎదుర్కొన్న అవరోధాలను, విధానాలను పంచుకున్నారు. ఈ కోవలో ఆంధ్ర రాష్ట్రం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె, పెద్దమండెం మండలాలలో గత 15 ఏళ్లుగా క్రై సంస్థ సహకారంతో పోర్డు సంస్థ సారథ్యంలో బాలల హక్కులు, బాలికలు, మహిళల సాధికారతపై అలుపెరగని సేవలందించిన రెడ్డమ్మ, అనితలకు ప్రతిభ అవార్డులు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు అందజేశారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డులు రావడానికి పోర్టు సంస్థ డైరెక్టర్ జె. లలితమ్మ, కన్వీనర్ ఆవుల నరసింహులు, క్రై సౌత్ రీజనల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్, జనరల్ మేనేజర్ పీటర్ సునీల్, ప్రోగ్రాం ఆఫీసర్లు చెన్నయ్య, రమేష్, మున్నాలకు కృతజ్ఞతలు తెలిపారు.



# భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం

### – మదనపల్లిలో అత్యంత ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### – హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లె,మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతి,సంప్రదాయాలలో మహిళలకు విశిష్ట స్థానం ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మదనపల్లి పట్టణం, గొల్లపల్లి బైపాస్ రోడ్డులోని ఆర్.ఆర్.గార్డెన్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నిషాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,ఎమ్మెల్యే షాజహాన్ బాషా తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మహిళా దినోత్సవాన్ని ప్రకటించిన తర్వాత ప్రతి ఏడాది మార్చి 8న ప్రత్యేక థీమ్‌తో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తుండగా ఈ ఏడాది గీవ్ టు గైన్ థీమ్ తో నిర్వహిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుంచే మహిళలకు సమాన హక్కులు కల్పించారని గుర్తు చేశారు. అమెరికా స్వాతంత్ర్యం పొందిన 144 ఏళ్ల తర్వాత మహిళలకు ఓటు హక్కు కల్పించగా,ఇండియాలో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటి నుంచే మహిళలకు సమాన హక్కులు కల్పించబడ్డాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా జిల్లాలో 1,11,742 మంది మహిళలు ప్రతి నెల రూ. 48.06 కోట్లు పొందుతున్నారన్నారు. బ్యాంకుల ద్వారా 2025-26లో 16,133 సంఘాలకు రూ. 1,444.71 కోట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. స్త్రీనిధి ద్వారా 35,622 మందికి రూ. 269.19 కోట్లు మంజూరు చేశామన్నారు. సురక్షితమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని,తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి సంస్కారాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అబ్బాయిలకు మహిళల పట్ల గౌరవ భావం పెంపొందేలా తల్లిదండ్రులు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పేర్కొన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై ఎటువంటి అన్యాయం జరిగినా,నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సూచించారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని సమాజంలో ఇతరులకు జరిగిన అన్యాయం మనకు జరగదని అనుకోవడం సరికాదని పేర్కొన్నారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించే దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని,వారి భద్రతకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ముఖ్యమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. కుటుంబం నుండి సమాజ నిర్మాణం వరకు మహిళల సేవలు అపారమని, మహిళలే కుటుంబానికి ఆధారం, సమాజానికి మార్గదర్శకులన్నారు. ప్రతి విజయం వెనుక మహిళల ప్రోత్సాహం, త్యాగం,కృషి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తల్లి,చెల్లి,భార్యగా మహిళలు కుటుంబాన్ని సమగ్రంగా నిలబెడతారని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో రుణాలు అందుతున్నాయని చెప్పారు. మహిళలు ఆ రుణాలను సమర్ధవంతంగా వినియోగించి వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. మహిళల రుణాల తిరిగి చెల్లింపు రేటు అధికంగా ఉండటం వారి బాధ్యతాభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి - సెర్ప్,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 120 మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నతి (పిఎంఎజెఏవై) ఋణాల పంపిణీ క్రింద రూ. 1,72,50,000లు,2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ,ఉన్నతి,శ్రీనిధి,మెప్మా, మహిళా ఎంటర్ పెన్యువార్స్ కు గాను 28,678 స్వయం సహాయక సంఘాలకు రూ. 2,190.24 కోట్ల మెగా చెక్కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని అలరింపజేసింది. అనంతరం వివిధ శాఖల మహిళా అధికారులకు, ఉద్యోగులకు, ఎన్జీవోలకు, స్వచ్ఛంద సంస్థల మహిళలు,స్వయం సహాయ సంఘాల మహిళలకు,విద్యార్థినులకు షీల్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి,హార్టికల్చర్ అధికారిని సుభాషిని, డిఆర్ డిఏ పి డి నాగేశ్వరరావు,మెప్మా పీడీ లక్ష్మి,డాక్టర్ కోటేశ్వరమ్మ,జిల్లా సమైక్య ప్రెసిడెంట్ మంజుల,పోర్డ్ ఎన్జీవో లలితమ్మ,వెలుగు ఎన్జీవో భాగ్యలక్ష్మి,చైతన్య చిల్డ్రన్స్ హోమ్ ప్రతినిధి కవిత రాణి,జిల్లా అధికారులు,వివిధ ప్రజా ప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు,స్వయం సహాయక సంఘాల మహిళలు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనముగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కమలాపురం మేజర్ న్యూస్ : నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో కీలక పాత్ర పోషించడం అభినందనీయమని డిడిఓ, మైధిలి, ఎంపీపీ గండి భారతి, ఎంపీడీవో, కెజియా, ఐసిడిఎస్ సిడిపిఓ, శ్రీలత ఎంపీడీవోలు, పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అమరావతి కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనముగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ సమాజానికి మహిళలే స్ఫూర్తి ప్రదాతలని, కుటుంబముతో పాటు వృత్తిపరమైన బాధ్యతలను చక్కదిద్దుతూ, సమాజంలో అన్నిశీ టా ముందుంటున్నారని కొనియాడారు. అవకాశం వస్తే ఆకాశమే హద్దుగా ప్రగతి సాధిస్తారన్నారు. ఎదగాలని సంకల్పిస్తే స్త్రీ కన్నా శక్తివంతమైనది ఈ లోకములోనే లేదన్నారు. మహిళలు మరింత శక్తివంతులుగా మారాలన్నారు. పూర్వకాలం నిర్లక్ష్యానికి గురై, విద్యకు దూరమైన మహిళలు.. నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో ప్రవేశించి ప్రతిభ చూపుతున్నారన్నారు. సామాజికంగా, ఆర్థికముగా వెనకబడిన మహిళలను.. ఉద్యోగినులు ప్రోత్సహించి ఉన్నత స్థితికి తీసుకురావాలన్నారు. మహిళల హక్కులు, ఆరోగ్య రక్షణ, సమానత్వం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం 195.13 కోట్ల బ్యాంకు లీకేజీ,49.93 కోట్లు శ్రీనిధి మెగా చెక్కులను సభ్యులకు అందజేశారు. నగర కమిషనర్ అలీ ఖాన్, ఆరు మండలాల ఎంపీడీ వోలు, కిరణ్ కుమార్, రఘురాం, మధుమోహన్, చలపతి, జగన్మోప ాన్ రెడ్డి, ఆరు మండలాల ఏపీఎంలు, సీసీలు,మెప్మా సి ఓ లు, టీఎంసీలు, ఆర్పీలు, అంగన్వాడి కార్యకర్తలు, స్వయం సహాయక సభ్యులు, పాల్గొన్నారు.



## మానవ మనుగడకు మూలాధారం మహిళలే



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: మానవ మనుగడకు మూలాధారం మహిళలే అని రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రొద్దుటూరు అధ్యక్షులు ఇంజా సోమశేఖర రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీరాములపేటలోని సంఘం కార్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలను సృష్టిస్తారని, ధైర్యసాహసాలతో దూసుకు వెళ్తారని వివరించారు. ఆపరేషన్ సింధూర్ లో కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినిలు మహిళలు ముందుకు సాగాలన్నారు. రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ పక్షాన విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఐదుగురు మహిళా మూర్తులను ఘనంగా సన్మానించారు. వీరిలో బాల రెడ్డమ్మ విద్యాశాఖ, ఏ.వి రాజామణి పోలీసు శాఖ, యం.రాజేశ్వరి ఆరోగ్య శాఖ,

సి.పద్మావతి ఐసిడిఎస్, కె.లక్ష్మీదేవి శానిటేషన్ వర్కర్ ఉన్నారు. సన్మాన గ్రహీత బాల రెడ్డమ్మ మాట్లాడుతూ సమాజంలో మహిళలకు గౌరవం మరియు గుర్తింపు కుటుంబం నుంచే మొదలవ్వాలని తెలిపారు. ఎన్ వి రాజామణి మాట్లాడుతూ విధి నిర్వహణలో మహిళలు మరింత స్వతంత్రంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాయికుమార్, కోశాధికారి పుల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు తోళ్ళ కిరణ్, సభ్యులు వెంకట సుబ్బయ్య, దివాకర్,పోలు నాగేంద్రా రెడ్డి,రాయుడు,సిపియస్ సంఘం రాష్ట్ర అదనపు కార్యదర్శి సంఘాల నేతలు జనార్దన్ రెడ్డి, సభ్యులు రిజ్వాన్ అలి, కేశవరెడ్డి,వి.ఆర్.ఎ సంఘ ప్రతినిధి గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయ కుంటలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కడప క్రైమ్ మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం కడప నగరంలోనిమృత్యుంజయకుంటలో ఏపీ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వడ్ల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు ,మహిళ రక్షణ కోసం పోరాటాలు మహిళలపై హింసకు వ్యతిరేకంగా న్యాయమైన, శాంతియుతమైన సమాజం కోసం ప్రతి మహిళ ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళలపై హింసాత్మక ఘటనలు, అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతుండడంతో ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగమైన "ఆడబిడ్డ నిధి' పథకాన్ని ఇప్పటికీ అమలు చేయకపోవడం చాలా దారుణమని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు.మహిళల హక్కుల కోసం సాగించిన చారిత్రాత్మక పోరాటాల స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ సమానత్వం, ఆధారంగా నిర్మితమయ్యే సమాజం కోసం అందరూ ముందుకు రావాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందు రోజే వంటింటి మహిళలకు అవసరమయ్యే గ్యాస్ సిలిండర్ ధరలను మోడీ ప్రభుత్వం అమాంతంగా పెంచడం దారుణమన్నారు. ఈ గ్యాస్ ధరల పెంపును వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని వడ్ల భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, వరలక్ష్మి, ఉమాదేవి, సుబ్బమ్మ, షమీం, గంగమ్మ, గంగాదేవి, సావిత్రి, లక్ష్మీదేవి, నాగలక్ష్మి, లావణ్య, పెంచలమ్మ తదితరులు పాల్గొన్నారు.



# మల్టీ టాస్కింగ్ చేయగల నిపుణులు మహిళలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళలు మల్టీ టాస్కింగ్ చేయగల నిపుణులని డిజిఓ డాక్టర్ జ్యోతి పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎన్జీవో హోం లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు కూడా పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, ఉద్యోగాలు చేయడంతో పాటు, పిల్లలను చూసుకోవడం వంటి మల్టీ టాస్కింగ్ సేవలు చేస్తున్నారని వివరించారు. మహిళలు శారీరకంగా, మానసికంగా ధృడంగా వుండాలని సూచించారు. ఆడపిల్లలకు అన్ని విషయాలలో ఎలా వుండాలో తల్లే నేర్పాలని, అదేవిధంగా మగపిల్లలకు కూడా ఆడ వారితో ఎలా మెలగాలో చెప్పాలని వివరించారు. ప్రతి ఆడవారి విజయం వెనుక తండ్రి లేదా సోదరుడు లేదా భర్త ప్రోత్సాహం తప్పనిసరిగా వుంటుందని, అలా ప్రోత్సహించే వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం మనదేశ రాష్ట్రపతి ఒక మహిళ అని గర్వంగా తెలిపారు. అంతేకాక సమాజంలో ప్రస్తుతం స్త్రీ లు కూడా అన్ని రంగాలలో పురుషులకు సమానంగా రాణిస్తున్నారని వివరించారు. మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని, మహిళలు పోషకాహారం తీసుకోవాలని, చిన్న ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్ సలహా పొందాలని, వ్యాయామం, వాకింగ్, యోగా, మెడిటేషన్ చేయాలని సూచించారు. మహిళల ఆరోగ్యం తోనే కుటుంబ ఆరోగ్యం సాధ్యమని వివరించారు. అదేవిధంగా ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించిందని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, తాలూకా కమిటీ లు నేడు ఈ వేడుకను నిర్వహిస్తున్నాయని తెలిపారు. మహిళలు కూడా ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రి స్టాఫ్ నర్స్ మానస క్రీడలలో జాతీయ స్థాయిలో రాణించిన స్ఫూర్తితో అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ రామ సుబ్బయ్య మాట్లాడుతూ ఒక స్త్రీ మహిళలకు ఓటు హక్కు, పని దినాల తగ్గింపు కోసం చేసిన పోరాటం ఫలితంగానే నేటి ఈ మహిళా దినోత్సవ వేడుకలు సాధ్యమయ్యాయని వివరించారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసమే ఈ సంవత్సరం గివ్ టు గైన్ థీమ్ ఇచ్చారని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం సహకరిస్తోందని ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పోరాటం చేస్తోందని వివరించారు. అనంతరం ఇటీవల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పాల్గొన్న అతిథులను, మహిళా విలేకరి జ్యోతికను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ ప్రొద్దుటూరు కార్యదర్శి ప్రమీల, మహిళా వింగ్ అధ్యక్షురాలు అరుణాదేవి, కన్వీనర్ విజయేశ్వరీ, వైస్ ప్రెసిడెంట్ సంధ్యా రాణి,, జాయింట్ సెక్రటరీ సుజాత, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకై యువత ఆమ్‌ఆద్మీపార్టీతో కలిసి ముందడుగు వేయాలి..



కడప మేజర్ న్యూస్ : కడప జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు యువత సిద్ధం కావాలని ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కన్వీనర్ సాజిద్ హుసేన్ యువతకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా సాజిద్ హుసేన్ మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో ఉన్న పార్టీల పేర్లు మార్చుతున్నాయి గానీ సామాన్య ప్రజల భవిష్యత్తు మారడం లేదంటూ ఆయన అభిప్రాయంవ్యక్తంచేశారు ప్రజా భవిష్యత్తు భావితరాల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు మార్చాలంటే ఆమ్ ఆద్మీ పార్టీ లాంటి హానెస్ట్ పార్టీని మన జిల్లాలోనూ మన రాష్ట్రంలోనూ అధికారంలోకి తీసుకురావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా ప్రజలకు సూచిస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యువత ముందడుగు వేయాలని అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీని అధికారంలోకి తెచ్చి రాష్ట్రంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించుకునే దిశగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఇదివరకు మన రాష్ట్రంలో ఎన్నికలకు డబ్బు బలం మధ్య బలం తో అధికారంలో వచ్చిన ఆ పార్టీలు ఆ నాయకులు గద్దెనెక్కాగా ఏ విధంగా రాష్ట్ర ప్రజలను దేశ ప్రజలను దోచుకుంటున్నారో తెలియని అంశమైత్తీ కాదని విద్య వైద్యం విద్యుత్ తాగునిటీ సాగునిటీ పారిశోద్యంలో రోడ్డు లైట్లు కార్పొరేటర్ సంస్థల పెత్తందారి కనుసందాల్లో నడుస్తుందని వాటిని గాడిలో పెట్టేందుకు ఈ ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని వీటిని సరైన గాడిలో పెట్టాలంటే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యామ్నాయం ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు గ్రహించాలన్నారు ఇందుకు ఉదాహరణ ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం విద్య వైద్యం ఉచిత కరెంటు తాగునీరు సాగునీరు మహిళలకు ఉచిత బస్సు నూతన కాలవలు నూతన రోడ్డు నిర్మాణాలు రాష్ట్ర సుందరీకరణను యువతరాల భవిష్యత్తు మార్చే దిశగా తెచ్చిన పెను మార్పులే కారణమని అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లోనూ నేటి యువతరానికి బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఆమ్ ఆద్మీ పార్టీ దేనని వారు ప్రజలకు సూచించారు. కావున రాబోవు ప్రతి ఎన్నికకు ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీతో నడిచేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధమవ్వాలని పేరుపేరునా కొడుతున్నామంటూ సాజిద్ హుస్సేన్ ప్రజలకు సూచించారు. ఈకారిక్రమశీలో జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదా పీర్. సూపర్ సన్, డాక్టర్ బేరీల శ్రీనివాసులు, యూత్ విగ్. ఎస్ ఎండి. ఆరిఫ్, ఆశరఫ్ తదితరులు పాలొగొన్నారు.

## జై కిసాన్ ఎరువుల కంపెనీ ఆధ్వర్యంలో
# దువ్వూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులో టీచర్ కాలనీలో జై కిసాన్ ఏరువుల కంపెనీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా జై కిసాన్ కంపెనీ మేనేజర్ వరప్రసాద్ మాట్లాడుతూ మహిళలందరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళ సాధికారత మాటలలో కాకుండా చేతుల్లో ఉండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని మగవారితో సమానంగా ఎదుగుతున్నారు అని అన్నారు. ఎందరో మహిళలు ప్రజా ప్రతినిధులుగా దేశ ప్రథమ పౌరురాలుగా, ప్రధానమంత్రిగా, మంత్రులుగా, శాస్త్రవేత్తలుగా న్యాయమూర్తులుగా పోలీస్ అధికారులుగా ఎన్నెన్నో పదవులలో లో మహిళలు ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వీరాచారి, సుదర్శన్ రెడ్డి, స్థానికులు టీచర్ పెంచికలపాటి నాగరాజు,పి. నాగేంద్ర, మహిళలు పాల్గొన్నారు.





## బయనపల్లె అంగన్వాడి కేంద్రంలో మహిళా దినోత్సవం

దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలం చింతకుంట పంచాయతీ గుడిపాడు సెక్టార్ సి. బయనపల్లి అంగనవాడి కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పిల్లల తల్లులందరిని ఆహ్వానించి ఆటల పోటీలు జరిపి వారికి ఉత్సాహవంతంగా మహిళా దినోత్సవ వేడుకలు జరపడమైనది . అంగన్వాడీ కార్యకర్త సి.రాధా మాట్లాడుతూ తల్లులందరికీ పిల్లలను ఎంతో చక్కగా చదివించాలని ముందు ముందు ప్రయోజకులు అయ్యే విధంగా చేయాలని, ఆడపిల్ల అన్న చిన్న చూపు  చూడకుండా వారిని చదివించి ఉన్నత స్థానాలలో ఉండేటట్లు తల్లులందరు ముందడుగు వేయాలని తెలిపారు.వారిని ప్రోత్సహిస్తూ ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరపడమైనది . ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, ఆయా మీనా పాల్గొన్నారు.

## అనురాధ అకాడమీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

### – రిటైర్డ్ సీఐ శాంతమ్మ, ఎస్సై ప్రేమకుమారి ఘన సత్కారం



కడప మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం అనురాధ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను సత్కరించారు, ఈ సందర్భంగా రిటైర్డ్ సీఐ శాంతమ్మ, రిటైర్డ్ ఎస్సై ప్రేమకుమారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమానికి అనురాధ అకాడమీ వ్యవస్థాపకురాలు, చైర్మన్ అనురాధ అధ్యక్షత వహించారు, ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, తమ ప్రతిభతో సమాజ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు, మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉద్యోగం, సామాజిక సేవల రంగాల్లో మరింతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు, తాను స్థాపించిన అనురాధ అకాడమీ ద్వారా పేద మరియు నిరుపేద విద్యార్థులకు విద్యలో సహాయం అందిస్తూ వారి భవిష్యత్తు మెరుగుపడేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు, విద్యార్థులకు విద్యతో పాటు జీవితం గురించి అవగాహన కల్పించడం, సమాజంలో మంచి పౌరులుగా ఎదగడానికి మార్గదర్శనం చేయడం తన లక్ష్యమని అన్నారు, విద్యార్థులకు తోడుగా నిలుస్తూ వారికి ప్రోత్సాహం అందించడం తనకు ఆనందాన్ని ఇస్తుందని పేర్కొన్నారు, ఈ సందర్భంగా సత్కారం పొందిన రిటైర్డ్ సీఐ శాంతమ్మ, రిటైర్డ్ ఎస్సై ప్రేమకుమారి మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి సత్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు, యువతులు ధైర్యంగా ముందుకు వచ్చి విద్య, ఉద్యోగం, సేవా కార్యక్రమాల్లో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో తన స్నేహితురాలు సంధ్యారాణి కూడా పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు..

# ఘనంగా మహిళా దినోత్సవం

### –పురుషులకు దీటుగా మహిళలు – మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం

ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఎర్రగుంట్ల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక నడివూరిలోని అంకమ్మ దేవాలయం ఆలయ ప్రాంగణంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు ప్రపంచానికే స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు అన్నారు. కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూనే ఉద్యోగులుగా, ప్రజా ప్రతినిధులుగా తమ సత్తా చారుతున్నారన్నారు. మహిళల అభ్యున్నతి ద్వారానే కుటుంబం సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయ, కళా రంగంలో గృహినీలకు ఇతర సేవా రంగంలో రాణించేటువంటి ఆరు మంది మహిళా మూర్తులు డాక్టర్ దీప, వరలక్ష్మి ,పార్వతి దేవి, ఉమామహేశ్వరి , బత్తల ఉమామహేశ్వరి, బొగ్గుల ఉమామహేశ్వరి లను పూలమాలవేసి శాలువాలతో మహిళల చేత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ



కష్టపడి పైకి వచ్చిన వారమేనని మా వెనుక కుటుంబ సభ్యులు ముఖ్యంగా భర్తల ప్రోత్సాహకరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మేడ రమేష్ బాబు అధ్యక్షులు సానే పల్లె మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జి .రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ రామాంజనేయరెడ్డి, మల్లికార్జున రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఓబులయ్య ,సురేష్, సుబ్బరాయుడు, నరసింహారెడ్డి, తోట శ్రీనివాసులరెడ్డి ,ప్రభాకర్ రెడ్డి, సాంబశివారెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు జిల్లెల రామసుబ్బారెడ్డి, నారాయణరెడ్డి  పాల్గొన్నారు..

# మహిళల భద్రతకు పోలీస్ శాఖ అగ్ర ప్రాధాన్యం..!

### – బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ.

బద్వేల్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బద్వేలు ఎస్.బి.వి.ఆర్ డిగ్రీ కాలేజ్ లో అవగాహన సదస్సుకార్యక్రమం నిర్వహించిన బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతను అత్యంత ప్రాముఖ్యతగా పరిగణించిన జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఞూా గారి ఆదేశాల మేరకు బద్వేలు పట్టణంలోని ఎస్.బి.వి.ఆర్ డిగ్రీ కాలేజ్ లో మహిళా రక్షణ, శక్తి యాప్, సైబర్ భద్రత, అత్యవసర సేవలు వంటి కీలక అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ మాట్లాడుతూ "మహిళలు సంక్షోభంలో చిక్కుకునే ప్రతి సారి పోలీస్ శాఖ వారి పక్కనే నిలబడే శక్తివంతమైన రక్షణ వ్యవస్థగా 'శక్తి యాప్' మరియు 112 అత్యవసర సేవలు పనిచేస్తున్నాయి." అని స్పష్టం చేశారు.ూూా నొక్కిన క్షణంలోనే నియంత్రణ గదికి అలర్ట్ చేరి, 10 నిమిషాల్లో పోలీసులు అక్కడికి చేరేలా సదుపాయం అమలులో ఉందని తెలిపారు.

### హెల్ప్‌లైన్‌లే మహిళల రక్షణ ఆయుధాలు

112, 1091, 181, 1930 వంటి కీలక హెల్ప్‌లైన్ నంబర్లు ప్రతి మహిళ చేతిలో ఉండాల్సిన రక్షణ ఆయుధాలు అని తెలిపి, గతం లో లవ్ అనే వల లో చిక్కి అమ్మాయిలు వారి జీవితాలు నాశనం చేసుకున్నారు. కొంతమంది అమ్మాయిలు ప్రాణాలే కోల్పోయారని గతం లో జరిగిన కొన్ని సంఘటనలు ప్రస్తావించారు.

ప్రమాదాలను ముందుగానే గుర్తించే పద్ధతులు, స్వీయ రక్షణ టెక్నిక్స్



గురించి వివరించారు.

**సైబర్ భద్రత --- అప్రమత్తతే రక్షణ.**

మహిళలను లక్ష్యంగా చేసుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు, ఫేక్ లింకులు, ఖూ×/ూ ఫ్రాడ్స్, సోషల్ మీడియా వేధింపులు గురించి బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ తెలిపారు.

డిజిటల్ ప్రపంచంలో ప్రతి క్లిక్ ముందు ఆలోచన --- అప్రమత్తతే మీ రక్షణ" అని విద్యార్థినులకు స్పష్టం చేశారు. 'శక్తి' యాప్ --- మీ చేతిలోనే పోలీస్ రక్షణ. అధికారులంతా విద్యార్థినులకు శక్తివంతమైన సందేశం ఇచ్చారు.

"శక్తి " యాప్ మీ చేతిలోని మొబైల్ లో ఉంటే... పోలీస్ రక్షణ మీ వెంటే ! అని బద్వేలు అర్బన్ సి.ఐ రామకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలేజ్ అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# మరణానంతరం చేసే సేవే.. అవయవ దానం..

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మరణానంతరం చేసే సేవే అవయవ దానం అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా కొవ్వూరు గ్రాండ్ అధినేత కొవ్వూరు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అవయవ దాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి ఐఎంఏ భవన్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున డాక్టర్లు, రొటేరియన్లు, వెటర్నరీ కళాశాల సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఐఎంఏ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ అవయవ దానం పట్ల ఆధునిక సమాజంలో కూడా చాలామందికి అపోహలు వున్నాయని, వాటిని విస్మరించి ప్రతి ఒక్కరూ




మరణానంతరం అవయవ దానం చేయాలని, కిడ్నీ వంటివి బ్రతికున్న సమయంలో చేసే దానాలు చేయాలని వివరించారు. అనంతరం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అవయవదానం పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత తమపై వుందన్నారు. అవయవదానం చేసేందుకు ఇటీవల కాలంలో చాలామంది ఆసక్తితో వున్నా చేసే మార్గం తెలియదని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమ నిర్వహణ ప్రశంసనీయ మన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు కొవ్వూరు రమేష్ రెడ్డి మాట్లాడుతూ 2003లో తనకు లివర్ మార్పిడి జరిగిందని, 2007లో కిడ్నీ మార్పిడి జరిగిందని వివరించారు. తనకు కాలేయం అందించిన యువతి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు, కుట్టు మిషన్ల పంపిణీ, పలు అవగాహన కార్యక్రమాలు చేశానని, గత సంవత్సరం 3కె, 5కె రన్ నిర్వహించామని, ఈ సంవత్సరం ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామని వివరించారు. అవయవ దానం తర్వాత తాను ఆరోగ్యంగా వున్నానని తిరుమల, విజయవాడ పాదయాత్ర కూడా నిర్వహించానని వివరించారు. అనంతరం ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని సూచించారు. అవయవదానం చేసే వారికి ప్రభుత్వం తరపున ప్రోత్సాహం వుంటుందని తెలిపారు. కాగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అవయవ దానం ఫాం పై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ సురేష్ శ్రీనివాస్, రొటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరులో రాజ్ కన్వెన్షన్ నందు చిన్నమారు హరినాథ్ రెడ్డి వెడ్స్ గౌతమి రెడ్డి ల వివాహ రిసెప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన లివైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధిడ కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్డ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, సర్పంచ్ చెంగల్ రెడ్డి,హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




ప్రొద్దుటూరు , మేజర్ న్యూస్ : లోక సమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ ఫౌండర్ చైర్మన్ నరసింహులు ఆదేశాల మేరకు కడప జిల్లా ప్రొద్దుటూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జమ్మలమడుగు రోడ్డులోని విద్యార్థి అనాథ శరణాలయంలో చిన్నారుల మధ్య ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా లోక సమస్త మహిళలు చిన్నారుల చేతుల మీదుగా కేక్ కట్ చేయించి మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న చిన్నారులకు పండ్లు, జ్యూస్లు అందించి వారి ఆనందాన్ని పంచుకున్నారు. మహిళలు చిన్నారులతో కలిసి కొంతసేపు గడిపి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మహిళల పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు.అనంతరం రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వై. రామిరెడ్డి చేతుల మీదుగా లోక సమస్త మహిళలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం రాయలసీమ చైర్మన్ సి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. మహిళల సేవలను కొనియాడుతూ వారి సమాజ సేవ పట్ల అభినందనలు తెలిపారు.తరువాత సంస్థ సభ్యులందరూ కలిసి రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వై. రామిరెడ్డికి కూడా శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అనాథ శరణాలయంలోని చిన్నారులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజంలో మహిళల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వై. రామిరెడ్డి, రాయలసీమ లీగల్ అడ్వైజర్ రాముడు, కడప జిల్లా అడ్వైసర్ ప్రణయ్ కుమార్, కడప జిల్లా వైస్ చైర్మన్ టి. శిల్ప, మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ పి. జ్యోతిక రెడ్డి, ప్రొద్దుటూరు జనరల్ సెక్రటరీ అరుణ, ప్రొద్దుటూరు టౌన్ యూత్ వైస్ చైర్మన్ కె. సురేష్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ రఫీ, ప్రొద్దుటూరు జాయింట్ సెక్రటరీ డి. శ్రీధర్, పెసల సుబ్బరాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ఉగాది పురస్కారం అందుకున్న బండాత్మకూరు సుదర్శన శర్మ



రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త, ధర్మకర్త బండాత్మకూరు సుదర్శన శర్మ తన సేవలను గుర్తించి, జాతీయ స్థాయిలో ఉగాది పండుగను పురస్కరించుకొని అవార్డును ఆదివారం న్యూఢిల్లీ వేదికగా ఆదిలీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆది నారాయణ రావు, సభ్యులచే ఉగాది పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ న్యూఢిల్లీ స్థాయిలో ఉగాది పురస్కారం అందుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని,ఈ పురస్కారం అందించిన ఆదిలీల ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

తొండూరు మేజర్శా న్యూస్:-మండలకేంద్రంలో ని గ్రంథాలయం తొండూరు నందు ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విజయమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈరోజు పిల్లలకి 6 వ తరగతి,7 వా తరగతి, 8 వ తరగతి పిల్లలకి సమాజంలో కుటుంబంలోస్త్రీ యొక్క ప్రాముఖ్యత అనే అంశం మీద వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు శివమోహన్ రెడ్డి గారి సతీమణి మాజీ ప్రెసిడెంట్ విజయమ్మ గారు మరియు బాసర విద్యాసంస్థల హెచ్ఎం భాగ్యలక్ష్మి గారు అందులో పనిచేసే ఉపాధ్యాయులు మరియు ఐటి కాలేజీలో పని చేసే మహిళా ఉద్యోగి సరోజ గారు మరియు గ్రంథాలయ సిబ్బంది బయమ్మ గారు మరియు పిల్లలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మొదట వందేమాతరం గీతం పాడి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది అనంతరం మన ప్రథమ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చిత్రపటం నకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం పిల్లలను ఉద్దేశించి మహిళా దినోత్సవ సందర్భముగా మాజీ ప్రెసిడెంట్ విజయమ్మ గారు చక్కటి విషయాలను పిల్లలకు తెలియజేశారు స్త్రీల గురించి మరియు ఇలా ఎన్నో విషయాలు తెలుసుకొనుటకు పిల్లలందరూ క్రమం తప్పకుండా గ్రంథాలయాన్ని కి రావాలని వారికి తెలియజేశారు అలాగే బాసర స్కూల్ హెచ్ఎం గారు సమాజంలో స్త్రీ యొక్క ప్రాధాన్యత ఎంతో గొప్పది అని తెలియజేస్తూ మరియు సునీత విలియమ్స్ గారి



గురించి, ఝాన్సీ లక్ష్మీబాయి గారి గురించి చక్కటి విషయాలను పిల్లలకు బోధించి ఇలాంటి అనేక సంగతులను సమాజం లో ప్రభావంతంగా పనిచేసినన స్త్రీల గురించి తెలుసుకొనడానికి గ్రంథాలయానికి వచ్చి ఇక్కడపిల్లల కోసం ఏర్పాటు చేసిన పుస్తకాలను చదివి తెలుసుకోవలసిందిగా వారికి తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో విచ్చేసిన అధితులకు శాలువలతో చిర సత్కారాన్ని చేశారు. అనంతరం ఈ యొక్క పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ ద్వితీయ బహుమతులు తరగతుల ప్రకారము అతిథుల చేతుల మీదుగా వారికి బహుమతుల ప్రధానం చేయడం జరిగినది అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరూ సంతోషంగా ఒకరికొకరు తినిపించుకున్నారు అనంతరం ఈ వేడుకలను ముగించడం జరిగింది అని గ్రంథాలయ అధికారిని ఎస్. స్వరూపారాణి తెలియజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

తంబళ్లపల్లె మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆదివారం ఐకెపి ఏపిఎం గంగాధర్, సిడిపిఓ సుజాత ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర పాల ఏకిరి సంఘం అధ్యక్షుడు నాగేశ్వర నాయుడు మాట్లాడుతూ మహిళాభివృద్ధి కోసం మూడు దశాబ్దాల క్రితమే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా పొదుపు సంఘాలతో వారిలో చైతన్యం తెచ్చి నేడు సంఘాల బలోపేతమై లక్షాధికారులు కావడానికి దోహద పడినట్లు చెప్పారు. టిడిపి ప్రభుత్వంలోని మహిళలకు దీపం పథకంలో మూడు సిలిండర్లు ఉచితం,డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు,శ్రీ శక్తి పథకంలో బసుల్లో ఉచిత ప్రయాణం తో పాటు ప్రతి



పథకాన్ని మహిళల కేటాయించి వారి ఆదరణ పొందినట్లు చెప్పారు. జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి మహిళా సంక్షేమ ధ్యేయంగా టిడిపి నిలవడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషే కారణమన్నారు. టిడిపి మహిళా నాయకురాలు సిద్ధమ్మ మాట్లాడుతూ మహిళలు సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో మహిళలు లక్షాధికారులుగా మారారని కొనియాడారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు. అనంతరం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ సందర్శించి వారిని అభినందించారు.తొలుత నాగేశ్వర నాయుడు, పర్వీన్ తాజ్ లను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఐకెపి మండల సమాఖ్య అధ్యక్షురాలు రామలక్ష్మమ్మ, మహిళా సిసి ఆదిలక్ష్మి, వివో సభ్యులు, ఆరు మండలాల అంగన్వాడీ సూపర్వైజర్లు, మహిళా సంఘ సభ్యులు, టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుటుంబం,సమాజం,దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### – మదనపల్లె సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి వెల్లడి – వెలుగు సంస్థలో ఘనంగా మహిళా దినోత్సవం

మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మహిళల సాధికారత,సమాన హక్కులు,ఆరోగ్యం మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేస్తూ వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి,సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక,గ్రామజ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్ర హాజరై తమ ప్రసంగాలతో మహిళలకు ప్రేరణనిచ్చారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు,చట్ట పరిరక్షణల గురించి అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని పేర్కొన్నారు. కుటుంబం,సమాజం,దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. అంతేకాకుండా వెలుగు సంస్థ ఎన్నో సంవత్సరాలుగా వికలాంగ పిల్లలు మరియు వృద్ధ మహిళల సేవలో నిస్వార్థంగా పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని,సంస్థకు



నిర్విరామంగా సేవలను అందిస్తున్న సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి దంపతులను అభినందించారు.సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక మాట్లాడుతూ మహిళల మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని వివరించారు.కుటుంబ బాధ్యతలు,సామాజిక ఒత్తిడులు మధ్య మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.పరస్పర సహకారం,ప్రేమ,మద్దతు ఉంటే కుటుంబం సమాజం మరింత బలంగా ఎదుగుతుందని తెలిపారు.

## ఉత్తమ మహిళా సేవకురాలు శూలం లక్ష్మిదేవి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ సేవా కేంద్రం ప్రొద్దుటూరు తరపున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం వికసిత ఫౌండేషన్ అధినేత్రి శూలం లక్ష్మిదేవి ని ఘనంగా సన్మానించారు. శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రం నందు ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు మరియు సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ శూలం లక్ష్మిదేవి దాదాపు 500 మంది మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణతో పాటు వారికి ఉచితంగా కుట్టు మిషన్ లను అందించడం జరిగిందని చెప్పారు. అలాగే ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ శూలం లక్ష్మిదేవి మహిళల కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడంతో పాటు మహిళా వికాసం కోసం క్రీడా పోటీలను సైతం నిర్వహించిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పంజగల మధుసూదన బాబు , కూరపాటి శ్రీనివాసుల రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు సుధారాణి, పద్మ, పుష్పలత, స్వప్న, శ్రావణ్య, ఖైరూన్, పలువురు మహిళా మూర్తులతోపాటు ఉపాధ్యాయులు భోగా గంగాధర్, వారాది మధు, షేక్ షా వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- టిడిపి బిసి నేత దక్కారమేష్**



**వేంపల్లె మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను టిడిపి బిసి విభాగం నేత దక్కారమేష్ ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతంలో సింగారెడ్డి సునీత, దక్కా తులశమ్మ, లక్ష్మిదేవి లకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు సమాజానికి ఆదర్శమని, వీరి సేవలు ఎంతో గొప్పవని, అన్ని రంగాల్లో పురుషులకు సమానంగా రానిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు పెద్దపీట వేససిందన్నారు. చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, నాయకులు దక్కా రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీఓస్ హోంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కడప టౌన్, మేజర్ న్యూస్:** ఎపి ఎన్జీఓస్ అసోసియేషన్ మహిళ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవశీ కార్యక్రమం ఎన్జీఓస్ హోమ్ లో ఘనంగా నిర్వహించారు. సభా అధ్యక్షులుగా ఉమెన్ వింగ్ ఛైర్మెన్ బి.కృష్ణకుమారి వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఎన్జీఓస్ అధ్యక్షులు బి. శ్రీ నివాసులు, జిల్లా కార్యదర్శి పి. నిత్యపూజయ్య,ఉమెన్ వింగ్ కన్వీనర్ ఎన్.ఎం. సునీత లు హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణ కుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యాశీ సాధించాలని. ప్రతి మహిళా విద్యావశీతులు కావాలన్నారు.కన్వీనర్ సునీత మాట్లాడుతూ జిల్లా ఎన్జీఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించామని తెలిపారు.జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు మహిళలకు 180 రోజులు చైల్డ్ కేర్ లీవ్ ను మహిళలు సర్వీస్‌లో ఉన్నశీత వరకు వాడుకోవచ్చని జీవో తెచ్చినశీదులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇందుకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డి.వి.రమణకు ధన్యవాదాలు తెలిపారు.మహిళా మణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సేవా కార్యక్రమాల్లో పోటీపడి అన్నిరంగాల్లో ఉన్నారని, రాష్ట్రపతి, కేంద్ర ఆర్థిక మంత్రి, ఢిల్లీ ముఖ్యమంత్రి మహిళలే అని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఆటల పోటిల్లో లెమన్ స్పూన్, త్రోబాల్,టగ్గా ఫర్, కబడ్డీ, డిస్క్ త్రో, జావిల్లిన్ త్రో, మ్యూజికల్ చైర్స్, పోటిలల్లో గెలుపొందిన మహిళలందరికి బహుమతులు ప్రదానం చేసారు. ఈకార్యక్రంలో ఏపీ ఎన్జీవోస్ జిల్లా కోశాధికారి టి. శ్రీనివాసులు, సిద్దయ్య, రాజశేఖర్, బాలపుల్లయ్య, ఎం. లక్ష్మీదేవి, సుహాసిని కుమారి, పద్మనాభ రావు బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,సిటీ అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి, సాంబశివరావు, డాక్టర్ రాఘవేంద్ర కుమార్ రెడ్డి, నాగిరెడ్డి, రాజు, నాగార్జున పాల్గొన్నారు.



## ఆర్టీసీ కడప జోన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-వివిధ హోదాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు సత్కారం**

**-మహిళల సేవలు సమాజానికి ఆదర్శం**

**-జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి..**



**కడప మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆర్టీసీ రీజనల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి ఆర్టీసీ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్‌టిపి రాఘవకుమార్ అధ్యక్షత వహించగా ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది, ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా ప్రజా రవాణా అధికారి పి. గోపాల్ రెడ్డి, డిప్యూటీ సిపిఎం గజలక్ష్మి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధారాణి, బ్రహ్మకుమారి సమాజానికి చెందిన రాజయోగిని గీత అక్కయ్య, ఆర్టీసీ ఏరియా హాస్పిటల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు, కార్యక్రమంలో మాట్లాడిన అధికారులు మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు, మహిళలు ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ మరోవైపు ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు, వారి సహనశీలత, కష్టపడి పనిచేసే తత్వం, సేవాభావం ప్రతి రంగంలోనూ ప్రతిభను చాటుతున్నాయని కొనియాడారు, ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థలో జోన్ స్థాయి మరియు జిల్లా స్థాయిలలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను ప్రశంసా పత్రాలు మరియు నగదు పురస్కారాలతో సత్కరించారు, మహిళా ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం సంస్థ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు, జోన్ స్థాయి పురస్కార గ్రహీతలు ఎ. మంజుల (సూపరింటెండెంట్-టి, కడప), కె. లక్ష్మీదేవి (డిప్యూటీ సూపరింటెండెంట్-టి, కుప్పం), ఎం. అనిత (ఎస్.ఏ/డీపీటీఓ/ఏటీపీ), యం. చిట్టెమ్మ (డీసీ ఆయిల్స్, రాయచోటి), పి.డి. లావణ్య (ఏడీసీ, జమ్మలమడుగు), వి. నాగసుధ (కండక్టర్, గుంతకల్లు), ఐ.ఎస్. లక్ష్మి (కండక్టర్, ఆత్మకూరు), సంగణ రత్న (కండక్టర్, సూళ్ళురుపేట), ఎ. విద్య (కండక్టర్, తిరుపతి), కె.ఎల్. దేవి (కండక్టర్, తాడిపత్రి)లకు జోన్ స్థాయి అవార్డులు అందజేశారు.

**జిల్లా స్థాయి పురస్కార గ్రహీతలు**

కె. సుబ్బమ్మ (డిపో మేనేజర్, జమ్మలమడుగు), ఎల్. రోజా కుమారి (ఎస్.ఏ-పీ, డీపీటీఓ కార్యాలయం), యం. ఉమాదేవి (ఏడీసీ, మైదుకూరు డిపో), వి. నాగలక్ష్మి (కండక్టర్, మైదుకూరు డిపో), బి. ప్రమీల (కండక్టర్, కడప డిపో), వి. భాగ్యలక్ష్మి (కండక్టర్, జమ్మలమడుగు డిపో), కె. గీత (కండక్టర్, పులివెందుల డిపో), వి.ఎస్. దేవి (కండక్టర్, ప్రొద్దుటూరు డిపో), వి. నాగూరమ్మ (కండక్టర్, రాజంపేట డిపో), డి. భారతి (కండక్టర్, బద్వేల్ డిపో)లకు జిల్లా స్థాయి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటిఎం (రాడసి) ప్రశాంతి, పర్సనల్ ఆఫీసర్ ధనలక్ష్మి, ఏఎంటీ శ్రీమతి సి.హెచ్. లావణ్య, ఎస్‌టిఐ మంజులతో పాటు కడప, పులివెందుల, బద్వేల్, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు డిపోల నుండి వచ్చిన మహిళా కండక్టర్లు, సూపర్‌వైజర్లు, ఇతర ఉద్యోగులు మరియు కార్యాలయ సిబ్బంది విరివిగా పాల్గొన్నారు, మహిళల ప్రతిభను గుర్తించి సత్కరించిన ఈ కార్యక్రమం ఆర్టీసీ కుటుంబంలో ఉత్సాహాన్ని నింపిందని పాల్గొన్న వారు పేర్కొన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ప్రతి సమస్యనూ ఎదుర్కోవాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మహిళలు ఆత్మస్థైర్యంతో ప్రతి సమస్యనూ ఎదుర్కోవాలని అడ్వకేట్ సిద్దేశ్వరి అన్నారు. జనవిజ్ఞాన వేదిక, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లోని జన విజ్ఞాన వేదిక పట్టణ కార్యాలయంలో జెవివి ఉపాధ్యక్షులు ఉషారాణి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వరి మాట్లాడుతూ మహిళలు పురుషులతో పోల్చితే ఆరు రెట్లు శక్తివంతులని, పట్టుదలతో అడ్డంకులను ఎదుర్కొని సమాజంలో ఉన్నత స్థానాలకు వెళ్లాలని అన్నారు. పారిశ్రామికవేత్తలుగా మహిళలకు ఆధారంగా నిలబడాలని అన్నారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ మాట్లాడుతూ సమాజానికి మద్యం, మాదకద్రవ్యాలు అడ్డంకులుగా ఉన్నాయని వాటిని నిలువరించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు సునీత మాట్లాడుతూ అమ్మాయిని అబ్బాయిని పెంచేక్రమంలోనే తేడాలున్నాయని, జెండర్ ఈక్వాలిటీ సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, రాష్ట్ర యూత్ కన్వీనర్ మహేష్, ఐద్వా నాయకులు పుష్పలత, సమత నాయకులు శిరీష, సుందరమ్మ, టి.సునీత, కళ్యాణి, శోభ, శ్వేత, కరుణ, బిందు, రామేశ్వరి జెవివి నాయకులు మురళీ గుప్త, మధుసుధన్ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, దేవానంద్, సంజీవ్ రెడ్డి, బి.సి.నాయకులు కృష్ణయ్య, సయ్యద్, గురుశేఖర్ రెడ్డి, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడను కలిసిన కాపు నేతలు

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్ర కాపునాడు ఉద్యమ నాయకుడు మరియు రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కడప నగరంలోని ఒక వివాహానికి హాజరైన సందర్భంగా మానసా ఇన్ హోటల్ నందు రాయల్ కాపునాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణ తేజ, కార్పొరేటర్ కిరణ్ రాయల్, కడప జిల్లా అధ్యక్షుడు ఆకుల రవికుమార్, జిల్లా యూత్ అధ్యక్షుడు సాయి దత్త, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సనత్ కుమార్, మైదుకూరు అధ్యక్షుడు నగిరి శ్రీకాంత్, సింహాద్రిపురం బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర, కార్యదర్శి ఆలమూరు పెద్ద వీరయ్య, కడప నగర అధ్యక్షుడు ఉడుము సుబ్బయ్య మరియు రాయలసీమలోని బలిజ సంఘ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసి ముద్రగడ పద్మనాభం ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయనకు రాయల్ కాపునాడు 2026 క్యాలెండర్లు అందజేయడం జరిగింది.







## ఘనంగా శ్రీకనుమలో గంగమ్మ తల్లి జాతర

**- పాల్గొన్న మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రజల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న కనుమలో గంగమ్మ జాతర ఏటా వైభవంగా జరుగుతుందని,అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందని వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మదనపల్లె రూరల్ బసినికొండ పంచాయతీలో వెలసిన శ్రీకనుమలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం,ఆదివారం కన్నుల పండుగగా జరిగింది.ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక వైయస్సార్సిపి నాయకుల ఆహ్వానం మేరకు మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ముందుగా నిస్సార్ అహమ్మద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మదును ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జింకా చలపతి,ఆర్ఐ రమణా రెడ్డి,మయూరి రఘునాథ్ రెడ్డి,రిచీ,నాగార్జున,శంకర్ నాయక్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,చలపతి మరియు ఇతర ముఖ్య నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## రిజిస్టర్ స్టాంప్స్ జనరల్ బాడీ ఏకగ్రీవంగా ఎన్నిక

**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలోని బుద్ధ టౌన్షిప్ లోని జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కడప జిల్లా రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్ట్మెంట్ నందు జరిగిన జనరల్ బాడీ ఎలక్షన్స్‌లో ఏకగ్రీవంగా జిల్లా ప్రెసిడెంట్గా కడప రూలర్ సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బి.రాజశేఖర్ ని జిల్లా ప్రెసిడెంట్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ ఈశ్వరయ్య, జనరల్ సెక్రటరీగా సిహెచ్ విజయరాజు, జాయింట్ సెక్రటరీగా ముని వెంకటరత్నం, ట్రెజరర్ గా ప్రవీణ్, ఈసీ మెంబర్లుగా కె.రమేష్, పి.అరుణ్ కుమార్, పూల సురేంద్ర లేడీ నెంబర్ గా జే. భారతి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ ఎన్నిక డిస్టిక్ రిజిస్టర్ పివిఎన్ బాబు, సబ్ రిజిస్టర్లు ఎస్ అబ్దుల్ సత్తార్, ఏ అజీజుల, డి ఎం భాష వీరి సమక్షంలో ఈ బాడీని ఎన్నుకోవడం జరిగినది.



## మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహణ - మహిళల సాధికారతకు కట్టుబాటు



**లింగాల మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లింగాల మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, సాధికారత, సమాజంలో వారి పాత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కుటుంబాన్ని ముందుకు నడిపించడంలోనే కాకుండా దేశాభివృద్ధిలో కూడా మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా మహిళలపై జరిగే వివక్ష, హింసలను అరికట్టేందుకు సమాజం మొత్తం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళల ఆరోగ్యం, విద్య, ఆర్థిక స్వావలంబనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో భాగంగా మహిళలకు అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, చర్చలు నిర్వహించారు. మహిళల విజయ గాథలను గుర్తుచేసుకుంటూ వారికి సన్మానం కూడా చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం




**కడప టౌన్, మేజర్ న్యూస్:** నగరంలోని అల్మాస్ పేట సర్కిల్ దగ్గర ఉన్న ప్రధాన మంత్రి విశ్వకర్మ సెంటర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని మౌలానా ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ షబ్బీర్ ఆధ్వర్యంలో సమాజంలో సేవలు అందిస్తున్న మహిళలు, ప్రముఖులు సంఘ సేవకురాలు కె పద్మ,దార్ల రూత్ ఆరోగ్య మేరీ, ఎస్.కె అంజుమ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఎం హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ఎస్.ఎం ఆబిద్, ప్రముఖ సీనియర్ న్యాయవాది ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత డాక్టర్ ప్రభాకర్ జాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళలు అందిస్తున్న సేవలు మరువలేమన్నారు. మన భారత రాష్ట్రపతి కూడా మహిళగా భారతదేశానికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రముఖ సీనియర్ యోగా గురువు, బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షురాలు పద్మ 27 సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలతో పాటు ఉచితంగా యోగ సేవలందిస్తున్నారు.జిల్లా సమగ్ర శిక్ష బాలికల చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ డి. రూత్ ఆరోగ్య మేరీ గత 26 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తూ, ప్రస్తుతం గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ సెంటర్ మేనేజర్ ఎస్.కె అంజుమ్ గత 10 సంవత్సరాల నుండి ఎడ్యుకేషన్ పరంగానే కాకుండా సామూజిక సేవలలో కూడా సేవలందిస్తూ, విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇవ్వడం ఎంతో గొప్ప విషయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.